మే - 2016

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక క్రైస్తవ మాసపత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరములు :**

సంవత్సర చందా రూ. 150/-
పోషక చందా రూ. 1000/-
జీవిత చందా రూ. 3000/-
విడి ప్రతి రూ. 15/-

**మా చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత
పోస్ట్‌బాక్స్ నెం. 28
ఒంగోలు - 523001
ఫోన్ : 08592-231281
సెల్ : 9704255416

## లోపలి పేజీల్లో...


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| అపొస్తలుడు | కొడవటికంటి | 03 |
| లియో టాల్‌స్టాయ్ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 06 |
| బైబిల్ కథలు | మామయ్య కథలు | 09 |
| | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | |
| బైబిలు చరిత్ర | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 11 |
| మధ్యకాలము | | 15 |
| | బ్రదర్ కె. సామ్రాట్‌గారు | |
| మా పోషకుడు యేసుప్రభువే | | 19 |
| | సాక్ష్యము | |
| పరలోకము అనగానేమి? | | 22 |
| | రెవ. ఎ. మత్తయి, వినుకొండ | |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | | 24 |
| | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | |


India Evangelistic & Relief Fellowship

| EVANGELISM | RELIEF |
|---|---|
| Church Planting | Orphanage |
| Evangelestic, Crusades | Child Development Centers |
| Pastor's Seminars | Education (U.C.L.I. Schools) |
| Youth Ministry | Widows & Leprosy Care |
| T.V.Ministry | Medical Assistance |
| Magazine Ministry | Help in Natural Calamity |
| Audio Ministry | Flood Relief |
| Jail & Prison Ministry | Mobile Medical Ministry |
| IERF International | Children Care Ministry |
| Hanna Women Ministries | |

**ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| టైటిల్ 4వ పేజీ | ..... | రూ. 3,000/- |
| టైటిల్ 3వ పేజీ | ..... | రూ. 2,000/- |
| లోపలి పేజీ | ..... | రూ. 1,000/- |

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

పత్రికను ఆదరిస్తున్న మీకు ప్రభువు నామమున కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. ముఖ్యముగా తెలియ జేయునది ఏమనగా, పరిశుద్ధత మాసపత్రిక ఇంటర్నెట్ ఎడిషన్‌ను రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన సంగతి పాఠకులకు తెలియజేశాము. ఈ వెబ్‌సైట్ www.holinessmagazine.com ద్వారా మీరు పత్రికను చదువుకొనవచ్చును. మీరు స్మార్ట్ ఫోన్ వాడుతున్నట్లయి పత్రికను మీరు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విదేశాలలో ఉన్న మీ బంధువులకు, స్నేహితులకు తెలియజేయండి.

ఇకపోతే, ఎన్నడూ లేనంత విపరీతమైన ఎండలు ఒక్కపక్క, ఆకాశాన్నంటిన నిత్యావసర వస్తువుల ధరలు ఇంకోపక్క జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. అక్కడక్కడా సంభవిస్తున్న భూకంపములు దేవుని రాకడ అతి సమీపముగా ఉన్నదని మనకు గుర్తు చేస్తున్నాయి. కాబట్టి మనం చాలా అలర్ట్‌గా ఉండాలి. మనం మన కుటుంబం రక్షింపబడాలంటే దేవుని సన్నిధిలో ఎక్కువగా గడుపుతుండాలి. ఎందుకంటే ప్రస్తుత ప్రపంచంలో ప్రతి ఒక్కరూ చాలా బిజీ అయిపోయారు. టి.వి., ఇంటర్నెట్, సెల్‌ఫోన్ మనుష్యులను దేవునికి దూరం చేస్తున్నాయి. దేవుని వాక్యం వింటున్నారే కాని, విన్న వాక్యాన్ని ధ్యానించే సమయం లేకుండా ఉంటున్నారు. కాబట్టి సాతాను యొక్క తంత్రాలను మనం నిశితంగా గమనించుకోవాలి. సాతాను చాలా తెలివిగా, మనుష్యులను దేవుని నుండి దూరం చేయడానికి చాలా ఆయుధాలను సిద్ధం చేసుకొని ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ వీలైనంత సమయం దేవుని కార్యక్రమాలకు వెచ్చించటం ద్వారా సాతాను నుండి రక్షింపబడగలము.

దేవుని కృప వలన అమెరికా దేశములో సువార్త అందించుటకు నేను, నా భార్య రేచల్ వెళ్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. మా పర్యటన గురించి, ఆత్మల రక్షణ గురించి మీ అనుదిన ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోగలరని ఆశిస్తున్నాను. ఆమెన్.

-ఎడిటర్

సీరియల్

# అపొస్తలుడు

26

**- కొడవటికంటి**

"ఆయనను శిలువపై నిలువబెట్టినప్పుడు ఉదయము తొమ్మిది గంటలైంది. ఇప్పుడు చేతులలో నుండి రక్తపు చుక్కలు రాలటం ఆగిపోయింది. కాని వీపు మీద దున్నబడిన చారలలో నుండి రక్కం వస్తూనే ఉంది. నా దగ్గర ఉండే సైనికుల– ముందు బందిపోటు దొంగల వస్త్రాలు పంచుకొన్నారు. తర్వాత ఆయన వస్త్రములు పంచుకొన్నప్పుడు ఆయన అంగీని పంచుకోవడానికి మనస్సు ఒప్పుకోలేదు. ఎందుకంటే ఆ అంగీ కుట్టులేక పైనుండి యావత్తు నేయబడినది. ఆ అంగీ కోసం చీట్లు వేశారు". అని సౌలు యెక్క ముఖం వైపుగా చూస్తూ ఉండిపోయాడు.

సౌలు యూలి వైపు చూసాడు. యూలి ముఖం మారి పోయింది. "తర్వాత ఆ అంగీ నాకు బహుమానంగా ఇచ్చాడు. ఆ అంగీవల్లనే నేను ప్రభువును పొందగలిగాను" అన్నాడు.

"ఎలా?" అన్నాడు సౌలు

"అది తర్వాత చెపుతాను" అన్నాడు యూలీ.

"ప్రభువు సిలువ మీద ఉండిన కాలమంతా మొత్తం ఎనిమిది గంటలు. తర్వాత ఆయనను క్రింద దించేంత వరకు నేను అక్కడే ఉన్నాను. ఆయన శిష్యులు, ఆయనతో కలసి తిరిగిన వారు, ఎవరికీ లేని భాగ్యము, ఆయన సిలువలో పలికిన పలుకులు– ఆయనకు అతి దగ్గరలో ఉండి, ఈ చెవులతో వినగలిగిన అదృష్టం సర్వసృష్టిలో నా ఒకనికే అనుగ్రహింపబడింది. అందుకు కృతజ్ఞతగా ఈ జీవితము ఆయనకు సమర్పించుకున్నాను" అన్నాడు.

సౌలు ఇంకా చెప్పమన్నట్టు చూసాడు. " భోజమైన తర్వాత" అంటూ యూలి లేచి నిలుచున్నాడు. యూలి నిల్చుండగానే పని వారందరు ఏమరపాటు మాని హుషారు అయ్యారు. అది చూచిన సౌలుకు తార్సులోని తన ఇల్లు గుర్తుకు వచ్చింది. అక్కడ ఎంతోమంది పనివారు తన కనుసన్నల కొరకు ఎదురు చూస్తుంటారు.

"మీరు తార్సు నుండి ఎప్పుడు తిరిగి వస్తారు?" అని యూలి అడిగాడు.

"తెలియదు. ఇంటికి వెళ్ళిన తర్వాత అక్కడి వారి ప్రతిస్పందన ఎట్లుంటుందో...? నా భార్య యూదా ఛాంధసు రాలు. కేఫాగారు కొంతకాలం ఆగి యెరూషలేము చల్లబడిన తర్వాత కబురు చేస్తానని చెప్పారు" అన్నాడు.

సౌలుకు అసలు భోజనము చెయ్యాలని లేదు. ఆ కల్వరి కొండమీద జరిగిన బలి, బలిపశువు యొక్కకథ, విన్నాడు. నిజానికి తను కర్మేలు కథ తెలుసు కోవాలని వచ్చాడు. అయితే ప్రభువు కృపవలన యూలిని కలిసి ప్రేమ కథ వినిపించాడు. అనుకోకుండా తన హృదయం ఆయన ఎడల కృతజ్ఞతతో నిండిపోయింది. రోమీయులవలె, బల్లల మీద భోజనము తనకు తెలుసు. రోమీయునితో రోమీయునివలె– ఈ విధంగా భోజనము చేస్తుంటే, తాను తార్సులో ఉన్నట్లుగా, యూలి గృహము తన స్వంత గృహమైనట్లుగా అనిపించింది. భోజ నము చేసేటప్పుడు ఎక్కువగా ఏమి మాట్లాడుకోలేదు. యూలి తన కుటుంబ విషయము, తన వృత్తి యెక్క బాధ్యతలు, తన ఆహారము, వసతి, సేవకుల వలననే జరుగుతున్న వన్నాడు. చివరిలో దేవుడు ఏదైనా అద్భుతము, ఆశ్చర్యక్రియ చేసి ఈ ఉద్యోగము నుండి తొలగించకపోతే సైనికాధి కారిగా తనంతట తాను తప్పుకోవటానికి వీలుకాదని చెప్పాడు.

భోజనం అయిన తర్వాత ఇద్దరు మిద్దె మీదకు చేరు కున్నారు. "ఆయన సిలువ మీద ఉన్నప్పుడు చాలా తక్కువగా మాట్లాడాడు. సాధారణంగా ఆ... భయంకర వేదనకు... చనిపోయేంత వరకు మూలుగుతూ ఉంటారు. ఉద్యోగ ధర్మంగా ఆయన యొక్క ప్రతి కదలికను నేను గమనించవలసి ఉంది. సిలువ వేసిన కొంచెంసేపటికి ఆయన ముఖం యాజకుని ముఖంవలె– దేవునికి, మనిషికి మధ్యవర్తివలె మారిపోయింది. నేను చూస్తూనే ఉన్నాను, "తండ్రీ...!" అని పిలిచాడు. అప్పుడు ఆయన ముఖం ఆకాశం వైపుగా ఎత్తడానికి ఆయన ప్రయత్నిస్తున్నాడు. కాని చేతుల సీలల

మీద వ్రేలాడిన ఆయన శరీరం – ఆయన తలను పైకి లేవనీయలేదు. ఆయన కండ్లు మాత్రం ఆకాశంవైపు చూస్తున్నాయి. 'వీరేమి చేస్తున్నారో వీరెరుగరు' అని ఆగి పోయాడు. 'గనుక వీరిని క్షమించుము' అని ముగించాడు.

ఎవరీయన? మనిషే! ముమ్మూరులా మనిషే! కాని ఈ ప్రార్థన ఏమిటి? ఈయన తండ్రి ఎవరు? ఇతను ఎవరితో మాట్లాడుతున్నాడు. మళ్ళీ ఇతను రాజ్యము లేని రాజా? ఇంతకుముందు. ఎన్నడు ఆయన పేరు కూడ నాకు తెలియదు. ఈ విధంగా ఆయనను గూర్చిన ధ్యానం హృదయాన్ని రగిల్చింది. అంతవరకు నేను భోజనానికి కూడా వెళ్ళకుండా నజరేయుని చూస్తూన్న సంగతి గుర్తుకు వచ్చింది.

సైనికులు నలుగురు కూర్చుని మాట్లాడుకుంటుంటే నేను కొంచెం దూరంగా గుర్రం మీద కూర్చోవాలని వెళ్ళాను. గుర్రము మీద కూర్చోని సిలువ వైపు చూస్తే యేసుకు ఇరువైపుల సిలువ వేయబడ్డ ఇద్దరు దొంగలలో ఒకడు ఏదో అరుస్తూ యేసుని దూషిస్తున్నట్లు కనబడింది. వెంటనే గుర్రందిగి సిలువ యొద్దకు వచ్చేటప్పటికి రెండవ బందిపోటు దొంగ మాట్లాడుతున్నాడు. అతనిపేరు.. దిస్మాన్– జాన్ దిస్మాన్. అతని తల మీద ఉన్న పలక మీద వ్రాయబడి వుంది. అతని ముఖం యేసు వైపు త్రిప్పబడి వుంది. ఇంతకుముందు అతని ముఖంలోని కౌర్యము ఇప్పుడు లేదు యేసు ముఖం చూసే కొలది దిస్మాన్ యొక్క ముఖం మారిపోతు వుంది. యేసూ... అని పిలిచినట్లు మూలిగాడు. గొంతు దగ్గమైంది. నీవు నీ రాజ్యములోకి వచ్చినప్పుడు నన్ను జ్ఞాపకం చేసుకో బ్రతిమిలాడుతూ అడుగుతున్నాడు.

దిస్మాన్‌కి ఇంతకుముందు యేసుతో పరిచయము లేదు. అయినప్పటికి ఈ కొద్ది ఘడియలలోనే యేసును గురించి ఆయన రాజ్యము గూర్చి ఎలా తెలుసుకోగలడు? అంతకు ముందు తెలుసుకొన్నా, విని ఉండాలి లేదా చూచి ఉండాలి అనుకున్నాను. వీపులపై చారలలో నుండి కూడా రక్తం కారుటలేదు. చాలామట్టుకు శరీరం నుండి బయటకు వచ్చేసింది. ఆయన ఇప్పుడు జవాబు చెప్పటానికి, మాట్లాడటానికి శక్తి కావాలి.

నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెబుతున్నాను అన్నాడు. ఈ మాట అంటున్నప్పుడు ఆయన రాజుగానే ఉన్నాడు. ఆ సిలువ మీద నుండి కూడా తనదైన రాజ్యాన్ని ఏలుతున్న చక్రవర్తిలాగా నిబ్బరముగా వేరొక సామంతునికి తన రాజ్యములో భాగమిస్తున్నంత గంభీరంగా కనిపించాడు.

ఎండ బాగా ముదురుతోంది. గాలికూడా వేడెక్కి వుంది. చుట్టు ప్రక్కల చెట్లుకాని, వాటినీడ కాని లేనందున అక్కడే అలాగే నిల్చుండవలసి వచ్చింది. వేడిగాలి రక్తంతో తడిసిన శరీరాలు ఇంకా ఎర్రగా కన్పిస్తున్నాయి. ఇప్పుడు ఆయన చూపు ఆయన తల్లివైపు నిలిచింది. సిలువకు కొంచెం దూరంగా నిలబడిన స్త్రీలలో నుండి ఆమె తల్లి చిన్నగా కదలి, సిలువ దగ్గరకు వస్తుంటే ఆమెను నడిపించుకుంటూ ఒక యువకుడు ఆయన దగ్గరకు వచ్చాడు. అప్పుడు ఆయన ముఖం చూస్తే ఎటువంటి వారైనా నీరయిపోతారు.

"అమ్మా.....!" అని దీనంగా పిలిచాడు.

ఆ పిలుపుకు ఆయన తల్లి కృంగిపోయింది. రోదన ఎక్కువైంది. కొంచెం గాలి పీల్చుకొని ఆయన ఆ యువకుని వైపు చూస్తూ "ఇదిగో... నీ కుమారుడు" అని మరలా గాలి పీల్చుకొంటున్నాడు. ఇంక మాట్లాడే శక్తిలేదు అనినట్లుగా ఆ యువకుని వైపు చూచి "నీ...తల్లి...ఇదిగో" అని అతని తల్లివైపు చూసాడు. ఇక మాట్లాడలేను అన్నట్లుగా... క్రింద నుండి చూసే వారికి ఆయన మెడ విరిగిపోయి ఛాతీమీద అతుక్కుని పోయినట్లుగా కనబడుతుంది. ఆ యువకుడైన ఆయన శిష్యుడు, యేసు తల్లిని చిన్నగా నడిపించుకుంటూ సిలువ ప్రదేశము నుండి పట్టణంలోకి భారంగా వెళ్ళిపోయాడు. మిగిలిన స్త్రీలు కొంచెం దిగువలో ఒక రాతిని ఆనుకొని జారిగిలపడి ఏడుస్తున్నారు. ఇదంతా చూస్తుంటే ఇతను నా బంధువు, స్నేహితుడువలె కనిపించాడు. ఒకసారి నావైపు చూస్తే బాగుండును అని అనిపించింది. మిట్ట మధ్యాహ్నమైనా ఆరిపోతున్న దీపంలాగా సూర్యుడు రోజా రంగులోకి మారిపోయాడు. సాయంకాలం అయినట్లుగా అనిపిస్తుంది. ఇంకొంచెంసేపటికి అంతా చీకటి కటిక చీకటి.

శతాధిపతినైన నాకు భయమేసింది. సైనికులు కూడా కలవరపడి పోయారు. ఎక్కడో దూరంలో ప్రజలు అరుపులు, ఏడ్పులు వినబడుతున్నాయి".

యూలి ఆగిపోయాడు. మధ్యరాత్రి అయి వుంటుంది అనుకొన్నాడు సౌలు. యూలి మోకాలి మీద చేయి వేశాడు. యూలి కండ్ల వెంబడి నీరు ప్రవహిస్తుంది. సౌలు మరేమి మాట్లాడలేదు.

'నీవు హింసిస్తున్న నజరేయుడైన యేసును' అనే మాట వినిపించింది. ఇప్పుడు ఈ సమయంలో ఆయనను ఎవరో పూర్వం నావలె హింసిస్తూనే ఉంటారు అనుకొని నిట్టూర్పు విడిచాడు."ఆ రోజు కూడా ఆ చీకటి, మరణకరమైన చీకటి" యూలి మరల ప్రారంబించాడు."మధ్యాహ్నపు చీకట్లో... సిలువను ఆనుకున్నప్పుడు అంతా రక్తం, జిగటగా తగిలింది. కాని ఎందరికో ఈ రక్త స్పర్శకు ఎంతో నెమ్మది, ధైర్యము కలిగినవి. సాయంకాలం బలి సమయమైనప్పుడు ఏలి... ఏలి...లామా సబక్తానీ అని పెద్ద శబ్ధంతో ఆయన కేక వేశాడు. ఆ చీకటిలో ఆ కేక ఆకాశంలో దూసుకొని పైకి పోయినట్లు అనిపించింది. మళ్ళీ దీపం వత్తి పెద్దది అవుచున్నట్లుగా వెలుతురు ప్రవేశించడం ప్రారంభమైంది.

నేను... దప్పిగొంటున్నాను అనే స్వరం వినిపించింది. అది నాకే చెప్పినట్లుగా అనిపించింది. ఇంతలో నా సైనికులలో ఒకడు సిలువ వెయ్యక ముందు ఆయన త్రాగ నిరాకరించిన చిరక ద్రాక్షారస పాత్రలో స్పంజీముంచి-దానిని నోటికి అందించాడు.ఆయన దానిని నోటితో పీల్చుకొని త్రాగాడు.

ఇప్పుడు పూర్తిగా వెలుతురు వచ్చింది. ఇంతకు ముందు చీకటికమ్మిన ఆకాశం, చెప్పలేనంత వెలుతురు వచ్చింది. సూర్యుడు పడమర వైపుగా కనిపించాడు. నా గుండె ఝుల్లుమన్నది. ఈ సారి 'తండ్రి...అని పిలిచాడు.నీ.. చేతికి నా ఆత్మను అప్పగించు కొనుచున్నాను. పెద్దగా కేక వేశాడు. ఆ కేకలో నుండి 'సమాప్తమైనది' అనే మాట వినిపించింది. మేము నిలుచున్న కల్వరికొండ కదలిపోతున్నట్లుగా అనిపించింది. అది మహాభూకంపములాగ ఉంది. పెద్ద పెద్ద బండలు రెండుగా పగిలిపోయినవి. ఈయన దేవుని కుమారుడే... ఆ దినము నుండి నాకు ప్రభువయ్యాడు" అని సౌలు వైపు చూసాడు. మధ్యరాత్రి అయినా ఇంకా కొంచెం సేపు యూలీ చెప్పబోయే మాటలు వినాలనిపించింది.

"అప్పుడు నాకు విశ్రాంతి ఇవ్వడానికి వేరొక శతాధిపతి రావడం వలన నేను అక్కడ నుండి పట్టణంలో ప్రవేశించాను. నా చేతిలో ఆ నజరేయుని అంగీ ఉంది. దానిని నా పెట్టెలో ఉంచి గదిలో మంచం మీద వికలమైన మనస్సుతో పండు కొన్నాను".

అంతటితో ఆపి సౌలు వైపు చూస్తుంటే దూరంగా చీకటిని చీల్చుకుంటూ రథం వస్తుంది. మంచు కురిసిన బాట మీద దుమ్ము లెగవలేదు. ప్రధాన ద్వారము దగ్గర ఆగింది. పైనుండి యూలి, సౌలు చూస్తున్నారు. సైనికుడు మేడ మీదకు వచ్చి యూలికి వందనం చేసి, చేతిలో చుట్టబడిన ఉత్తరం ఇచ్చాడు.

యూలి లేచి నిలబడి ఆ ఉత్తరం చుట్ట తీసుకొని చదువుతుంటే అతని ముఖం రంగులు మారిపోతుంది. ఆశ్చర్యము, ఆందోళన అతని ముఖంలోంచి స్పష్టంగా సౌలు చూడగలుగుతున్నాడు. ఒక్కసారిగా యూలిలో చలనం ద్విగుణమైంది.

"పిలాతు మరణించాడు" అని అన్నాడు.

సౌలు ఉలిక్కిపడి "ఎక్కడ" అని అడిగాడు సౌలు.

"గాల్‌లో ఆదే ఇటలీలో సిపాల్పిస్ గాల్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు" అన్నాడు. "వెంటనే బయలుదేరాలి" అంటూ లోపలికి వెళ్ళాడు. పది నిమిషాలలో పూర్తి సైనిక దుస్తులతో బయటికి వచ్చాడు. ఆయనతో దాదాపు పదిమంది సైనికులు వచ్చారు.

యూలి ఆలోచిస్తున్నాడు. సౌలు మౌనంగా వెంబడిస్తూ క్రిందకు వచ్చారు. ఇద్దరూ కలసి రథం ఎక్కారు. రథం పరుగెడుతుంటే సౌలు ఆలోచనలు అన్ని పిలాతు మీదనే వీన్నాయి. యేసు సిలువ మరణము ప్రవచనము నెరవేర్పులో పాత్రదారుడు కనుక రోమా అధిపతులలో అతని పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. యేసును చూచి, తెలిసి, ఆత్మ హత్య చేసుకొనిన యూదా ఇస్కరియోతు తర్వాత ఇతనే ప్రధముడా లేక ఇంకా ఎవరైనా, ఎక్కడైనా, ఉన్నారేమో?

యూలి తనకంటే అయిదారు సంవత్సరాలు పెద్ద వయసు కలిగి యున్నాడు. అయినా తన కంటే చిన్నవానిగా బలమైన వానిగా కనిపిస్తాడు. “మీ పూర్తి పేరు” అన్నాడు “పేర్నీస్ యూలియా” “కుమారుని పేరు దేపిస్ యూలి. రోమాలో సైనిక పాఠశాలలో చదువుతున్నాడు.” అన్నాడు తన కుమారుడు రేపు కాబోయే శతాధిపతి అని చెప్పుకొనుటలో ఎంత సంతోషం! ఎంత ధీమా?

“మీరు మూడు సంవత్సరాలు అరేబియాలో ఉండి పోయిన సంగతి తార్సులో మీ ఇంటికి తెలుసా?” అని అడిగాడు యూలి సౌలు యెరూషలేము చేరుకొనిన వెంటనే తన సమాచారము మొత్తం తార్సుకు ఉత్తరం వ్రాసి పంపి నట్లుగా చెప్పాడు. అయితే తను తార్సు ఇంత త్వరగా వెళ్తున్నట్లుగా ఊహించలేదు.

యూలి తన రథం నేరుగా రేవు వద్దకు తీసుకొని వెళ్ళి, ఇద్దరు కలసి ఓడ ప్రధాని యొద్దకు వెళ్ళారు. అక్కడ సౌలును పరిచయంచేసి వెళ్ళిపోయాడు.

రాత్రి ఆలస్యంగా పండుకొనినందున బాగా ప్రొద్దెక్కిన తరువాత మెళుకువ వచ్చింది .తాను గదిలో నుండి బయటకి వచ్చేటప్పటికి తన కొరకు ఒక నౌకరు వేచియున్నాడు. తను ఇప్పుడు ఉన్న గది ఖాళీచేసి రెండవ అంతస్తులో ఓడ కుడిపార్శ్వమున ఉండిన సదుపాయమైన గదిలోకి మార్చారు. రోమా అధికారి ఆయన యూలి యొక్క పరిచయము వలన తనకు ధనముతో కొనలేని సదుపాయము కలిగినవి.

ఎవరీ యూలీ? తను యూదుడు. జీవముగల దేవుని జనాంగములో ఒకడు. యూలి చక్రవర్తిని దేవునిగా పూజించే వాడు. అతని యొక్క బలము ఆరోగ్యము మీద ఆధారపడి దేవుని ఎరుగక ముందు దైవము కాని దానిని నమ్మిన నిరీక్షణ లేనివాడు.

యూదులను ఎగతాళిగా ఎంచి చూసేవాడు. ఈనాడు తన రక్తంలో ఒకనిగా ఎలా ఎంచగలుగుతున్నాడు. ఈ మార్పు ఎవరి రూపకల్పన? మానవునిగా మారిన దేవుని యొక్క ప్రేమ ఫలితం. తను నీచమైనదిగా, శాపగ్రస్తమైనదిగా, ఎంచి సిలువ యొక్క విజయము. తన కులము, ధనము, విద్య ఇవి ఏవి సమకూర్చులేనివి యేసుని వలన పొందాడు. తనకే కాదు ఏ మానవునికైనా ఇవి అనుగ్రహించబడినవే! విశ్వసించిన వారికే అనుభవము.

ఓడ ప్రయాణము ప్రారంభం. కూత వినబడింది. ఓడ యొక్క గొప్పతనము ఆ ఓడ యొక్క ఈలను సూచిస్తుంది. ఈ ఓడ ప్రయాణీకుల కొరకు ఏర్పాటు చేయబడింది. కనుక తార్సు ప్రయాణం వేగంగా నడుస్తుంది అనుకుంటూ ఓడ పై భాగానికి ఎక్కి వెళ్ళాడు. రేవు నుండి పడమరగా ప్రయాణం చేస్తుంది. అంటే సముద్రములోకి వెళ్తుంది. అలా పది మైళ్ళు వెళ్తేకాని ఉత్తరం వైపు తిరిగి ఊపు అందుకోదు. ఆ తరువాత తార్సు మహా పట్టణము.

**అపొస్తలుడు సమాప్తము**

రెండవ భాగము **“బర్నబా”** వచ్చే నెల నుండి


**ప్రకటన**

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు ప్రతినెల రూ. 58/- ల నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవ కథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**

**సీరియల్**

# ఎసర్హద్దోను - రాజైన అసారుద్దిన్ 25

## (లియో టాల్‌స్టాయ్)

ఇంతకాలము తర్వాత తను ఇప్పుడు లాయిల్లా రాజునని అనుకున్నాడు. కాని ఆశ్చర్యపడలేదు. అయితే ఇంత కాలం ఈ విషయాన్ని నేను ఎందుకు గుర్తించలేదు? అనుకొని తన వస్త్రములు మార్చుకొని రాజదర్బారుకు వచ్చాడు.

"లాయిల్లా రాజుకు జయము" అంటూ సభాసదులందరు నేలమట్టుకు వంగి నమస్కరించి లేచి నిలుచున్నారు. రాజు సెలవిచ్చిన తర్వాత అందరూ కూర్చున్నారు.

వారిలో ముఖ్యుడైనవాడు లేచి – "రాజా! మన పొరుగు రాజైన ఎసర్హద్దోను యొక్క చేష్టలు మరీ మితిమీరినవి. ఇప్పుడు మనం అతనికి తగినపాఠం చెప్పాలి" అన్నాడు.

అందుకు లాయిల్లా ఒప్పుకోకుండా "ముందు మనం వారి యొద్దకు రాయబారులను పంపుదాము" అని సభలో కొందరిని రాయబారులుగా ఏర్పాటుచేసి ఎసర్హద్దోను రాజుతో ఏమేమి మాట్లాడాలో నేర్పించి పంపించారు. ఇక తన పని అయిపోయింది. కనుక స్నేహితులతో కలిసి జంతువుల వేటకు బయలుదేరాడు.

వేటలో తనే స్వయంగా రెండు గొప్ప అడవి గాడిదలను చంపి ఉత్సాహంతో ఇంటికి వచ్చి స్నేహితులు బంధువులతో గొప్ప విందులో కూర్చున్నాడు. మంచి నాట్యము చూచాడు. మరుసటిరోజు దర్బారుకు వచ్చి – అక్కడున్న వారి వాజ్యములు విన్నాడు. తీర్పులు చెప్పాడు. పని ముగించుకొని తన కిష్టమైన వేటకు వెళ్ళాడు. అప్పుడు కూడా తనే కొన్ని జంతువులను చంపి సాయంకాలం వాయిద్యాలతో బానిస స్త్రీల నాట్యాలతో కాలం గడిపాడు. మంచి విందు ముగించుకొని ఆ రాత్రంతా తన కిష్టమైన భార్యతో గడిపాడు. ఆవిధంగా వారాలు గడచిపోతున్నాయి. రాజుగా తన బాధ్యతలు నెరవేరుస్తూనే ఆటపాటలతో కాలం గడిపాడు. ఎసర్హద్దోను రాజు వద్దకు పంపించిన రాయబారుల కోసం ఎదురు చూడసాగాడు. ఒక నెల తర్వాత ఆ రాయబారులు తిరిగివచ్చారు. కాని వారి ముక్కులు చెవులు తెగవేయబడి వున్నాయి.

ఆ రాయబారులు లాయిల్లా రాజుతో – "రాజా! మీరు వెంటనే ఎసర్హద్దోను రాజుకు స్వయంగా బంగారము, వెండి, టేకు కర్రలు మొదలైనవి కప్పముగా తీసుకొని అతని దగ్గరకు వెళ్ళకపోతే మాకు చేసినట్టుగా మీకు కూడా చేస్తామని ఆ రాజు చెప్పాడు" అని చెప్పారు.

పూర్వం ఎసర్హద్దోను అయిన ఈ లాయిల్లా వెంటనే తన మంత్రులను, రాజపుత్రులను పిలిపించి తక్షణ కర్తవ్యం నిర్ణయించమన్నాడు. వారంతా ఒక్కమాటగా – "ఎసర్హద్దోను రాజు బయలుదేరక ముందే మనము సైన్యముతో దండెత్తవలెను" అన్నారు.

లాయిల్లా రాజు సైన్యానికి ముందు నడుస్తూ సైన్యాన్ని యుద్ధానికి తీసుకొనివెళ్ళాడు. వారు విడిది చేసిన చోటున లాయిల్లా ఏడురోజుల మట్టుకు తనసైన్యము చుట్టూ తిరుగుతూ సైన్యాన్ని ఉత్తేజపరిచాడు. ఎనిమిదవ రోజున ఎసర్హద్దోను రాజు సైన్యముతో తలపడ్డాడు. రాజు సైన్యము ఓ నదీప్రవాహం ప్రక్కగా కదిలింది. ఎసర్హద్దోను మరియు లాయిల్లా యుద్ధం ప్రారంభమైన వెంటనే శత్రుసైన్యము కొండల మీద నుండి చీమలవలె గుంపులు గుంపులుగా దిగి తన సైన్యాన్ని చుట్టుముట్టడం చూశాడు. తన సైన్యం ఎంతో ధైర్యం ప్రదర్శించింది. తను కూడా పెద్దగా అరుస్తూ శత్రువులమీద దూకాడు. అయితే శత్రుసైన్యము పెద్దగా వేలలో ఉన్నట్లు, తన సైన్యము వందలలో ఉన్నట్లు గ్రహించాడు. తనకు బలమైన గాయం అయింది. శత్రుసైన్యము తనను ఖైదీగా బంధించి తనతో తన సైన్యము కూడా బంధించబడి ఎనిమిది రోజులు బంధీలుగా సంకెళ్ళతో

ప్రయాణం చేశారు. తనకు తగిలిన గాయాల వలన కాదు గాని శత్రుసైన్యము యొక్క హేళనలతో తన హృదయం గాయపడింది. తను ఇప్పుడు ఏమి చెయ్యలేడు కాని తన బాధను చూసి శత్రువులు సంతోషించకుండా బాధను ఓర్చుకున్నాడు.

తనకు వారు విధించబోయే శిక్షకొరకు ఇరవై రోజులుగా ఎదురుచూచాడు. తన కండ్లముందే తన బంధువులను, తన సైనికులను నరికివెయ్యటం, కొందరిని నూనెలో వేయించడం, వారి హాహాకారాలు విన్నాడు. తర్వాత తన ప్రియమైన భార్యను బానిసపిల్లలతో బంధించి నడిపించు కొని పోవడం చూచాడు. ఆ విషయంలో కూడా తనలోని భావాలు బయటపడకుండా మౌనంగా ఉన్నాడు.

కాని తన కొరకు కాపలాగా నియమించబడిన వ్యక్తి – "నిన్ను చూస్తే జాలి వేస్తుంది లాయిల్లా! ఒకరోజు నువ్వు రాజువే. కాని ఇప్పుడు నీ స్థితి..?" అన్నాడు.

ఆ మాట విని లాయిల్లా తలను గోడకు బలంగా కొట్టు కున్నాడు. ఇనుపసువ్వలను గట్టిగా లాగాడు. అలసిపోయి తన పంజరంలో నేలమీద పడిపోయాడు. చివరికి ఇద్దరు సైనికులు వచ్చి తనను నిలుచుండబెట్టి రెండు చేతులను వెనక్కు విరిచికట్టి వధాస్థలికి తీసుకొనివచ్చారు. అక్కడి నేలంతా నెత్తుటితో తడిచిముద్దయి ఉంది. అక్కడ నేలలో పాతిన ఓ సూది దూలం మొత్తం నెత్తురుతో తడచి ఉన్నది. దానిమీద కూర్చోబెట్టి కాళ్ళు పట్టుకొని కిందికి గుంజితే రెండుగా చీలిన తన స్నేహితుని శరీరాన్ని సైనికులు ఈడ్చుకొని వెళ్తున్నారు. తను ఇంతకుముందు ఈవిధంగా చాలామంది శత్రువులను చంపాడు. ఇప్పుడు తనను ఈవిధంగా చంపుతారు అనుకున్నాడు. సైనికులు తన వద్దకు వచ్చి తన వస్త్రాలు పీకి పడేశారు. అప్పుడు తన దేహాన్ని చూస్తే తనకే ఆశ్చర్యం వేసింది. ఎంత బలమైన దేహం తనది. ఇప్పుడు ఎముకల గూడు అయింది అనుకున్నాడు. ఆ సైనికులు తన రెండు తొడలను పట్టుకొని అవలీలగా పైకెత్తి ఆ చెక్కమీద విసిరి వెయ్యబోయారు. తను తన శ్రమలకు చలించకుండా ఉండాలనుకున్న తీర్మానం మరచిపోయి ప్రాణభయంతో పెద్దగా ప్రాణభిక్షకై అరిచాడు. కాని ఎవరు పట్టించుకోలేదు.

అయితే ఇది నిజం కాదు. నేను కలకంటున్నాను అని అనుకొని పైకిలేవబోయాడు. నేను మెళకువగానే ఉన్నాను. ఎసర్హద్దోనును కాను, లాయిల్లాను కాను అనుకున్నాడు. కాని ఇదేంటి? నేను ఓ జంతువునై పోయాను అను కున్నాడు. ఆశ్చర్యపోయాడు. 'ఇదేంటి ఇటువంటి జంతు వును నేనెన్నడు చూడలేదే?' అనుకున్నాడు. తను గడ్డి తింటున్నాడు. పచ్చపచ్చని లేతగడ్డి తింటున్నాడు. తన పండ్లతో గడ్డిని కొరుకుతూ తన మీద వ్రాలిన ఈగలను తోకతో తరుముతున్నాడు. కొంచెం దూరంలో ఓ చిన్న గాడిదపిల్ల తన వైపు చూచి పెద్దగా అరిచి వెనక కాళ్ళు రెండు జాడించి పరుగెత్తుతూ తన దగ్గరకు వచ్చి తన పొట్టక్రింద తలతో పొడుస్తూ చనుపాలు కొరకు వెదికి అది దొరికినందున తన నోట్లో పెట్టుకొని పాలు త్రాగుతూ సంతోషంతో తోక ఊపుతున్నది. అంటే తను ఒక ఆడగాడిద అన్నమాట. ఇది నా పిల్ల, అనుకొని ఆశ్చర్యపోయాడు. కాని కొంత సంతోషం కలిగింది. పాలు ఇస్తున్నాను అను కున్నాడు. అంతలో పెద్ద ఈల ఊదిన శబ్దంతో బలమైన ఆయధం వంటిది తన ప్రక్కన చర్మాన్ని చీల్చుకొని మాంస ములోకి వెళ్ళింది. ఎసర్హద్దోను గాడిద రూపంలో వెళ్ళకిలా పడిపోయాడు. తన బిడ్డను ప్రక్కకు నెట్టి గాడిద గుంపులోకి వెళ్ళాడు. అక్కడ అడ్డంగా పండుకొని తనకు కలిగిన గాయాన్ని చూస్తున్నాడు. ఆ పిల్లగాడిద గుంపులో చేరి పోయింది. మరలా దగ్గరగా వచ్చినప్పుడు రెండు కాళ్ళ జంతువు – ఓ మనిషి వచ్చి ఆ పసిబిడ్డను పట్టుకొని దాని గొంతు కోశాడు.

"ఇలా జరగడానికి వీల్లేదు" అని అరిచాడు. ఇది కలే కదా అనుకున్నాడు ఎసర్హద్దోను. లేచి నిలుచుండాలని ప్రయత్నం చేశాడు.

"నేను లాయిల్లాను కాను, ఆడగాడిదను కాను. నేను ఎసర్హద్దోను" అన్నాడు. అలా అరుస్తూ తన తలను తొట్టిలో నుండి పైకెత్తాడు. ఆ వృద్ధుడు తన చేతిలోని చెంబులో

నుండి ఆఖరి నీటిబొట్టును తన తలమీద రాలుస్తున్నాడు.

"అబ్బో నేనెంత వేదనకు గురికాబడ్డాను" అని "ఎంత సేపు?" అన్నాడు.

"ఎంతసేపా? నీవు నీ తలను లోపల ముంచావు, పైకె త్తావు అంతే!" అన్నాడు. "చూడు ఇంకా ఎంత నీరుందో" అని, "నీకు అర్ధమైందా? అవగాహనకు వచ్చావా?" అన్నాడు వృద్ధుడు.

ఎసర్హద్దోను ఏమీ మాట్లాడలేదు. కాని వృద్ధునివైపు బహు భయంగా చూశాడు.

"నీకిప్పుడు అర్ధమైందా? లాయిల్లా నీవే! నీవు హింసిం చిన సైనికులు కూడా నీవే! లాయిల్లా, సైనికులు మాత్రమే కాదు. నువ్వు వేటకు వెళ్ళి చంపి సాయంకాలం విందులో ఆరగించిన జంతువులు కూడా నువ్వే! నీవనుకున్నావు – ప్రాణం నీ ఒక్కడిదే అని జీవం నీదే అనుకున్నావు. కాని నిన్ను కమ్మిన మాయను నేను తొలగించి నీవెవరివో నీకు చూపించాను. ఇతరులను హింసించడమంటే నిన్ను నీవు హింసించుకోవటమే! ఇతరులకు మంచి చెయ్యడం నీకు నీవు మంచి చేసుకోవడమే! అందరిలో ఉన్న జీవం ఒకటే. జీవంలో ఒక భాగానివి నువ్వు. మంచిగా జీవిస్తే మంచి జీవితం, చెడుగా జీవిస్తే చెడు. ఈ రెంటిని పెంచుకోవచ్చు, తగ్గించుకోవచ్చు. నీలోని జీవాన్ని నీవు పెంచుకోవచ్చు – ఇతరులు కూడా నీవే అని తెలుసుకున్నప్పుడు ఇతరులకు ప్రేమించినప్పుడు మాత్రమే! నీ జీవాన్ని నువ్వు బాధించు కున్నావు. ఇతరులను హింసించావు. ఇతరుల జీవం కూడా నువ్వే అని తెలుసుకో.

ఇతరులలో ఉన్న జీవాన్ని నాశనం చెయ్యడం నీ వల్లకాదు. నీవు చంపిన మనుష్యులు నీకు కనబడరు కాని వారు నాశనం కాలేదు. జీవం ఎన్నడు నాశనం కాదు. నీ జీవాన్ని పెంచుకోవడానికి ఇతరుల జీవం తీశానను కున్నావు. కాని అది కుదరదు. జీవానికి సమయము సందర్భము లేదు. ఒక్క క్షణమైనా వందల సంవత్సరాలైనా జీవం ఒక్కటే. ఇప్పుడు కనబడుతున్నవారి, కనపడనివారి జీవం సమానమే!". ఇలా మాట్లాడుతూ ఆ వృద్ధుడు మాయమైపోయాడు.

తెల్లవారి లేచిన వెంటనే ఎసర్హద్దోను లాయిల్లాను, అతని సైనికులను, బంధీలుగా ఉన్నవారినందరిని విడుదల చేయమని ఆజ్ఞ ఇచ్చాడు. మూడవరోజు తన కుమారుడైన అస్సుర్పురుని పిలిచాడు. తన రాజ్యాన్ని, తన సమస్తాన్ని అతనికి అప్పగించి అతను ఒంటరిగా ఎడారి ప్రాంతము నకు వెళ్ళి తాను తెలుసుకొన్న విషయం గురించి ధ్యానించ సాగాడు. తర్వాత కొంతకాలానికి పల్లెలు, పట్టణాలు తిరు గుతూ సువార్తను ప్రకటించసాగాడు.

అదేమంటే – **మనిషి ఇతరులకు హాని కలిగించడము అంటే తనకు తానే కీడు తెచ్చుకోవడం.**




**విదేశి పర్యటన శుభాకాంక్షలు**



**మా సంఘకాపరి రెవ.డా॥ కొడవటికంటి జోసఫ్‌గారు**
**మరియు వారి సతీమణి శ్రీమతి రేచల్ జోసఫ్‌గారు**
**సువార్త పరిచర్య నిమిత్తము**
**అమెరికా దేశ పర్యటనకు వెళ్తున్న సందర్భముగా**
**వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు**

**ఇట్లు, సంఘస్తులు**
**ప్రభువు సంఘము, క్లాపేట, ఒంగోలు**

# బైబిలు కథలు - సృష్టి క్రమము

పిల్లలూ ఎలా ఉన్నారు? వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి కదా! మరి ఈ వేసవి సెలవులలో ఏం చెయ్యా లనుకుంటున్నారు. చాలామంది వేరే ఊర్లలో ఉన్న బంధు వుల ఇళ్ళకు వెళ్తుంటారు కదా! ఎప్పుడు సెలవులు వచ్చినా బంధువుల ఇళ్ళకు వెళ్లటం నా చిన్నతనం నుండి చూస్తు న్నాను. మరి ఈ సెలవులను మనం దేవునికి ఇష్టంగా గడిపితే దేవుడు మనకి బోలెడన్ని ఆశీర్వాదాలు ఇస్తాడు కదా! అయితే మీరు ఈ సెలవులలో బైబిల్‌ను ఒకసారి పూర్తిగా చదవండి. అంటే ఆదికాండం 1వ అధ్యాయం నుండి ప్రకటన 22వ అధ్యాయము వరకు రోజుకి 30 అధ్యాయాలు ఉదయం 10 మధ్యాహ్నం 10 రాత్రికి 10 చదవండి. మీ సెలవులు పూర్తి అయ్యే సరికి మీరు బైబిల్ పూర్తిగా చదివేస్తారు. మీ తల్లిదండ్రులు బైబిలు పూర్తిగా ఒకసారన్నా చదివేరో లేదో కాని మీరు చదివితే మాత్రం వాళ్ళు కూడా సంతోషిస్తారు. దేవుడైతే ఇంకా సంతోషిస్తాడు. మరి మీరు దేవున్ని సంతోషపెట్టడానికి రెడీయేనా? మేము కూడా ఈ నెల నుండి బైబిల్లో కథలన్నీ నెలకి ఒకటి చొప్పున చెప్తాము. అంటే సృష్టిక్రమం దగ్గర్నుండి అన్నమాట. మరి ఈ నెల కథలోకి వెళ్తామా!




## సృష్టి క్రమము

ప్రారంభంలో ఇప్పుడు మనం చూస్తున్న ఈ ప్రకృతిలోని చెట్లు చేమలు, జంతువులు పక్షులు, నదులు సముద్రాలు, ఆకాశం, నీరు, కొండలు, లోయలు, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, మనుషులు ఏమీ లేవు. కేవలం భూమి, ఆకాశం, నీరు తప్ప ఇంకేమి లేవు. అంతా శూన్యంగా ఉండేది. భూమి కూడా ఇప్పుడున్నట్లు గుండ్రంగా కాకుండా ఆకారం లేనిదిగా ఉండేది. భూమి అంతా నీటితో కప్పబడి ఉంది. ఆ నీటి మీద దేవుని ఆత్మ సంచారము చేస్తూ ఉంది. దేవుడు ఒక కార్యము చేయడానికి పూనుకున్నాడు. అదే మనుష్యులను చేయడం. మరి మనుష్యులను చేయాలంటే, వారు జీవించ టానికి తగిన పరిస్థితులను కల్పించాలి కదా!. కాబట్టి మను ష్యులను సృజించటానికి ముందే, వారికి అవసరమైన వాటన్నిటిని చేయడానికి పూనుకున్నాడు దేవుడు.

మనుష్యులు నివసించాలంటే వెలుతురు ఉండాలి కదా! అందుకని దేవుడు "వెలుగు కలుగుగాక" అని పలికాడు. వెంటనే వెలుగు కలిగింది. అది చూసి ఆయన సంతోషించాడు. అప్పుడాయన చీకటి నుంచి వెలుగును వేరు చేశాడు. వెలుగుకు "పగలు" అని, చీకటికి " రాత్రి" అని ఆయన పేరు పెట్టాడు. రాత్రి గడచి, తెల్లవారింది. అంటే ఒకరోజు గడిచిందన్న మాట. **అది మొదటి రోజు**.

అప్పుడు దేవుడు భూమి మీద ఉన్న నీటి మధ్యలో విశాలము కలగాలి అని పలికాడు. అప్పుడు భూమి మీద నీరు రెండుగా విడిపోయి సగం నీరు పైకి వెళ్ళాయి. పైన ఉన్న నీటికి క్రింద ఉన్న నీటికి మధ్యలో ఉన్న విశాలానికి "ఆకాశము" అని పేరు పెట్టాడు దేవుడు. రాత్రి గడిచి, ఉదయం అయ్యింది. **అది రెండో రోజు**.

అప్పుడు దేవుడు "ఆకాశం కింద ఉన్న నీరంతా ఒక చోటికి వచ్చి ఆరిన నేల కనిపించుగాక" అని అన్నాడు. ఆది అలాగే జరిగింది. అప్పుడు ఆయన ఆరిన నేలకు "భూమి" అనీ, నీళ్ళకు " సముద్రం" అనీ పేరు పెట్టాడు.అది దేవునికి సంతోషం కలిగించింది. అప్పుడు ఆ ఆరిన నేల మీద "అన్ని

రకాల మొక్కలనీ, కొన్ని ధాన్యపు గింజలిచ్చే వాటినీ– మరికొన్ని పళ్ళు ఇచ్చే వాటినీ భూమి మీద మొలుచును గాక" అని అన్నాడు. అలాగే జరిగింది. ఇది దేవునికి ఆనందం కలిగించింది. రాత్రి గడిచి మళ్ళీ తెల్లవారింది. **అది మూడో రోజు**.

అప్పుడు దేవుడు పగలును రాత్రిని వేరు చేయడానికి ఆకాశంలో జ్యోతులు కలిగి, భూమికి వెలుగు ఇవ్వటానికి అవి ఆకాళంలో ప్రకాశించాలి. పగలు వెలుగివ్వటానికి పెద్ద జ్యోతి అనగా సూర్యుడు, రాత్రిపూట వెలుగివ్వటానికి చిన్నజ్యోతిని అనగా చంద్రుడుని ఇంకా నక్షత్రాలని కూడా దేవుడు చేశాడు. అవి రోజుల్ని, ఋతువుల్ని, సంవత్సరాల్ని కూడా సూచించాలి అని చెప్పాడు. అలాగే జరిగింది. రాత్రి గడిచి, తెల్లవారింది. **ఆది నాలుగో రోజు**.

అప్పుడు దేవుడు "నీటిలో రకరకాల జీవరాసులు, వాటితో పాటు గాలిలో ఎగిరే రకరకాల పక్షులు కలుగును గాక" అన్నాడు. ఆది అలాగే జరిగింది. దేవునికి సంతోషం కలిగించింది. దేవుడు వాటిని 'మీరు ఫలించి అభివృద్ధి చెంది సముద్రంలో నిండండి అని చేపలను, భూమి మీద విస్తరించుడి అని పక్షులను దీవించాడు. సముద్రంలో ఉన్న ప్రతి జీవికి, ఆకాశంలో ఎగిరే పక్షులకూ వాటి పోలికల్లోనే పిల్లలు పుట్టాయి. వాటికి శ్రేష్టమైనవి ఇవ్వాలని దేవుని కోరిక. మళ్ళీ రాత్రి గడిచి, తెల్లవారింది. **అది ఐదో రోజు**.

చివరిగా దేవుడు అన్ని రకాల జంతువుల్ని అనగా పశువులను, అడవి జంతువులను, ప్రాకే పురుగులను చేసి, వాటిని చూసి సంతోషించాడు.

జంతువులను, పురుగులను చేసిన తరువాత దేవుడు "ఇప్పుడు మనం మనుష్యుల్ని చేద్దాం. వారు మనలా ఉంటారు. వారికి చేపలు, పక్షుల మీద అధికారం ఉంటుంది. అంతేకాక, జంతువులన్నిటి మీద – అంటే పెద్ద, చిన్న, సాధు, క్రూర జంతువులు అనే తేడా లేకుండా అన్నిటి మీదా వారికి అధికారం ఉంటుంది" అన్నాడు. తనలాగే ఉండేటట్లు మనుష్యుల్ని చేశాడు. ముందుగా నేల మంటి నుండి మట్టి బొమ్మను చేసి ఆ మట్టిబొమ్మ నాసికా రంధ్రాలలో జీవ వాయువును ఊదినప్పుడు ఆ మట్టిబొమ్మకు ప్రాణం వచ్చింది. దేవుడు ఆ ప్రాణం వచ్చిన మట్టిబొమ్మకు ఆదాము అని పేరు పెట్టాడు. అప్పుడు ఆదాము ఒంటరిగా ఉండటం చూసి, నరుడు ఒంటరిగా ఉండటం మంచిది కాదని, ఆయనకు గాఢనిద్ర కలుగజేసి ఆయన ప్రక్కటెముకను తీసుకొని స్త్రీగా చేసి ఆదాముకు ఇచ్చాడు. ఆదాము ఆమెకు హవ్వ అని పేరు పెట్టాడు. ప్రభువు వారిని దీవించి ఇలా అన్నాడు. "మీరు అనేకమంది పిల్లల్ని కనండి వారు భూమి మీద అంతటా జీవిస్తూ దానిని జాగ్రత్తగా చూడాలి. నేను మిమ్మల్ని చేపలు, పక్షులు , అన్ని రకాల జంతువుల మీద అధికారులుగా ఉంచుతున్నాను. మీరు తినడానికి అన్ని రకాల ధాన్యాల్ని, పళ్ళనూ ఇచ్చాను. అలాగే జంతువులకు, పక్షులకు గడ్డీ, ఆకులూ ఆహరంగా ఉంటాయి." అది అలాగే జరిగింది. దేవుడు తాను చేసినదంతా చూసి చాలా సంతోషించాడు. రాత్రి గడిచి, మళ్ళీ తెల్లవారింది, **అది ఆరో రోజు**.

ఆ విధంగా "సృష్టిక్రమము" పూర్తయింది. మనిషిని చేయడానికి ముందే మనిషికి కావలసినవన్నీ దేవుడు చేశాడు. దేవుడు తాను చేసిన పని అంతటిని చూచినప్పుడు అది ఆయనకి మంచిదిగా కనిపించింది. ఇంక చేయడానికి ఏమి లేదు. కాబట్టి ఏడో రోజున ఆయన చేసిన పని అంతటి నుండి విశ్రాంతి తీసుకున్నాడు. అందుకని ఏడో రోజును ఆశీర్వదించి, పరిశుద్ధ పరిచాడు.


పిల్లలూ! సృష్టిక్రమము గురించి అర్ధమయిందా? వచ్చే నెలలో ఆదాము, హవ్వలు, ఏదేను తోట గురించి తెలుసుకుందాము. ఈ లోగా మీరు బైబిలు చదవటం పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. దేవుడు మిమ్మును దీవించును గాక! ఆమేన్!!


**ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి**

Read Our Internet Edition @

**www.holinessmagazine.com**

11



# బైబిలు చరిత్ర

**సేకరణ: రెవ.డా॥ కె.జోసఫ్**

**పాత నిబంధనలోని సూచకక్రియలు**


| | |
|---|---|
| మండుతున్నప్పటికీ కాలిపోని పొద | నిర్గమ 3:2 |
| మోషే అహరోనులు కఱ్ఱను సర్పంగా మార్చడం | నిర్గమ 7:10-12 |
| ఐగుప్తులో ఏటి నీళ్లు రక్తంగా మారడం | నిర్గమ 7:19-21 |
| ఐగుప్తులో కప్పలు | నిర్గమ 8:2-6 |
| ఐగుప్తులో పేలు | నిర్గమ 8:16,17 |
| ఐగుప్తులో ఈగలు | నిర్గమ 8:20-24 |
| ఐగుప్తులో పశువులమీదికి జంతువులమీదికి వచ్చిన తెగులు | నిర్గమ 9:3-6 |
| ఐగుప్తులో మనుషులమీద జంతువులమీద దద్దురులు | నిర్గమ 9:8-10 |
| ఐగుప్తులో వడగండ్లు, వడగండ్లతో కలిసిన పిడుగులు | నిర్గమ 9:22-26 |
| ఐగుప్తులో మిడతలు | నిర్గమ 10:12-14 |
| ఐగుప్తులో చీకటి | నిర్గమ 10:21-23 |
| ఐగుప్తులో తొలి పిల్లల మరణం | నిర్గమ 12:29,30 |
| ఎఱ్ఱసముద్రం ఆరిననేగా మారడం | నిర్గమ 14:21-29 |
| మారా చేదునీళ్లు మధురజలంగా మారడం | నిర్గమ 15:23-25 |
| మన్నా | నిర్గమ 16:14,15 |
| రెఫీదీములో బండనుండి ప్రవహించిన నీరు | నిర్గమ 17:5,6 |
| కోరహు దాతాను అబీరాముల మరణం | సంఖ్యా 16:31-33 |
| అహరోను కఱ్ఱ చిగురించి ఫలమివ్వడం | సంఖ్యా 17:8 |
| మెరీబా సమృద్ధిజలాలు | సంఖ్యా 20:7-11 |
| ఇత్తడి సర్పంవైపు చూచినవారు బ్రతకడం | సంఖ్యా 21:8,9 |
| యొర్దాను నదీప్రవాహం నిలిచిపోవడం | యెహోషువ 3:14-7 |
| యెరికో ప్రాకారాలు కూలిపోవడం | యెహోషువ 6:20 |
| సూర్యుడు, మరియు చంద్రుడు నిలిచిపోవడం | యెహోషువ 10:12-14 |
| లేహీలో గోతినుండి నీరు ప్రవహించడం | న్యాయాధి 15:19 |

| | |
|---|---|
| ఉరుములు – ఫిలిష్తీయుల సైన్యం | 1 సమూయేలు 7:10 |
| గోధుమల కోతకాలంలో ఉరుముల వర్షం | 1 సమూయేలు 12:17,18 |
| ఏలీయాకు క్షామకాలంలో సమృద్ధి భోజనం | 1 రాజులు 17:12,13 |
| ఏలీయా విధవరాలి కుమారుని బ్రతికించడం | 1 రాజులు 17:17–24 |
| ఏలీయా ఆకాశంనుండి అగ్నిని రప్పించడం | 2 రాజులు 1:10–12 |
| ఏలీయా యొర్దాను నదిని పొడినేలగా మార్చడం | 2 రాజులు 2:8 |
| ఏలీయా సుడిగాలిలో ఆకాశానికి ఆరోహణమవ్వడం | 2 రాజులు 2:11 |
| ఎలీషా దుప్పటితో నీతిని ఆపివేయడం | 2 రాజులు 2:14 |
| ఎలీషా నీతి ఊటలోని నీటిని బాగుచేయడం | 2 రాజులు 2:21,22 |
| ఎలీషా ఎలుగుబంట్లను రప్పించడం | 2 రాజులు 2:24 |
| ఎలీషా లోయను నీటితో నింపడం | 2 రాజులు 3:16,17 |
| ఎలీషా విధవరాలికి నూనెను సమృద్ధిగా ఇవ్వడం | 2 రాజులు 4:2–7 |
| ఎలీషా షూనేమీయురాలి కుమారుణ్ణి బ్రతికించడం | 2 రాజులు 4:32–35 |
| ఎలీషా విషపు ఆహారాన్ని బాగుచేయడం | 2 రాజులు 4:38–41 |
| ఎలీషా ఆహారాన్ని అధికం చేయడం | 2 రాజులు 4:42,43 |
| నయమానుకు కుష్ఠరోగం బాగు కావడం | 2 రాజులు 5:10–14 |
| గేహజీకి కుష్ఠరోగం రావడం | 2 రాజులు 5:27 |
| గొడ్డలి నీటిలో తేలడం | 2 రాజులు 6:5–7 |
| సిరియా సైన్యానికి అంధత్వం కలగడం | 2 రాజులు 6:18 |
| ఎలీషా శల్యాలకు తగిలిన శవం బ్రతకడం | 2 రాజులు 13:21 |
| ఆహాజు గడియారపు పలకమీద నీడ వెనుకకు జరగడం | 2 రాజులు 20:9–11 |
| అగ్నిగుండంలో షద్రకు మేషాకు అబేద్నెగోలు | దానియేలు 3:19–27 |
| సింహాల గుహలో దానియేలు | దానియేలు 6:16–23 |
| మత్స్యం కడుపులో యోనా | యోనా 2:17 |

**మన ప్రభువైన యేసు క్రీస్తు సూచకక్రియలు**

| **ఒక సువార్తలో వ్రాయబడినవి** | **మత్తయి** | **మార్కు** | **లూకా** | **యోహాను** |
|---|---|---|---|---|
| ఇద్దరు గ్రుడ్డివారు చూపు పొందడం | 9:27–31 | – | – | – |
| దయ్యంపట్టిన మూగవాణ్ణి స్వస్థపర్చడం | 9:32,33 | – | – | – |
| చేప నోటిలో షెకెలు దొరకడం | 17:27 | – | – | – |
| చెవుడు మరియు నత్తి ఉన్న వ్యక్తికి స్వస్థత | – | 7:32–35 | – | – |
| గ్రుడ్డివాడు చూపు పొందడం | – | 8:22–25 | – | – |
| విస్తారమైన చేపలు | – | – | 5:5,6 | – |
| నాయీను విధవరాలి కుమారుడు మళ్లీ బ్రతకడం | – | – | 7:15 | – |

| **ఒక సువార్తలో వ్రాయబడినవి** | **మత్తయి** | **మార్కు** | **లూకా** | **యోహాను** |
|---|---|---|---|---|
| బలహీనపర్చే దయ్యంపట్టిన స్త్రీ స్వస్థత పొందడం | – | – | 13:11–13 | – |
| జలోదర రోగి స్వస్థత పొందడం | – | – | 14:1–5 | – |
| పదిమంది కుష్ఠరోగులు స్వస్థత పొందడం | – | – | 17:11–19 | – |
| దాసుని చెవి బాగవడం | – | – | 22:50,51 | – |
| కానాలో నీళ్లు ద్రాక్షారసంగా మారడం | – | – | – | 2:1–11 |
| సమరయ స్త్రీ చేసినవన్నీ చెప్పడం | – | – | – | 4:29 |
| కపెర్నహూములోని ప్రధాని కుమారునికి స్వస్థత | – | – | – | 4:46–51 |
| ముప్పయి ఎనిమిది సంవత్సరాలుగా వ్యాధి ఉన్న వ్యక్తికి స్వస్థత | – | – | 5:1–9 | |
| గ్రుడ్డివాడు చూపు పొందడం | – | – | – | 9:1–7 |
| మృతుడైన లాజరు తిరిగి బ్రతకడం | – | – | – | 11:38–44 |
| నూట యేబై మూడు చేపలు వలలో పడడం | – | – | – | 21:1–11 |
| **రెండు సువార్తలలో వ్రాయబడినవి** | | | | |
| శతాధిపతి దాసుని స్వస్థత | 8:5–13 | – | 7:1–10 | – |
| దయ్యంపట్టిన గ్రుడ్డి మూగవ్యక్తికి స్వస్థత | 12:22 | – | 11:14 | – |
| కనాను స్త్రీ కుమార్తెకు స్వస్థత | 15:21–28 | 7:25–30 | – | – |
| నాలుగువేలమందికి ఆహారం | 15:32–38 | – | 8:1–9 | – |
| అంజూరపు చెట్టును శపించడం | 21:19 | 11:14 | – | – |
| అపవిత్రాత్మపట్టిన వ్యక్తికి స్వస్థత | – | 1:23–26 | 4:33–35 | – |
| **మూడు సువార్తలలో వ్రాయబడినవి** | | | | |
| కుష్ఠరోగికి స్వస్థత | 8:2,3 | 1:40–42 | 5:12,13 | – |
| పేతురు అత్తకు జ్వరంనుండి స్వస్థత | 8:14,15 | 1:30,31 | 4:38,39 | – |
| సముద్రంమీద తుఫాను ఆగిపోవడం | 8:23–26 | 4:35–39 | 8:22–24 | – |
| దయ్యాలు పందులమందలో ప్రవేశించడం | 8:28–32 | 5:1–13 | 8:26–33 | – |
| పక్షవాయువు వున్న వ్యక్తికి స్వస్థత | 9:2–8 | 2:3–12 | 5:18–25 | – |
| యాయీరు కుమార్తెను బ్రతికించడం | 9:18–19 | 5:22–24 | 8:41–42 | – |
| రక్తస్రావంతో బాధపడే స్త్రీకి స్వస్థత | 9:20–22 | 5:25–34 | 8:43–48 | – |
| ఊచచెయ్యి గలవానికి స్వస్థత | 12:12,13 | 3:1–5 | 6:6–11 | – |
| యేసు సముద్రంమీద నడవడం | 14:25–27 | 6:48–51 | – | 6:17–20 |
| చాంద్రరోగికి స్వస్థత | 17:14–18 | 9:17–27 | 9:37–42 | – |
| గ్రుడ్డివానికి స్వస్థత | 20:30–34 | 10:46–52 | 18:35–43 | – |
| **నాలుగు సువార్తలలో వ్రాయబడినవి** | | | | |
| అయిదు వేలమందికి ఆహారం | 14:15–21 | 6:35–44 | 9:10–17 | 6:1–14 |



బ్రదర్ కె.సామ్రాట్

# మధ్యకాలము

**(ప్రవక్తయైన మలాకీ కాలము నుండి బాప్తిస్మమిచ్చు యోహాను వరకు గల మధ్యకాలములోని యూదుల చరిత్ర)**

వెంటనే కొషియస్ సిరియా మీదకు వచ్చి ఏడు వందల తులాల కంటే ఎక్కువైన వెండిని యూదుల యొద్ద దోచుకొని వెళ్ళాడు. మాలికస్ అను వాడు 'ఆంటీపీటర్' తర్వాత స్థానములో రాజ్యములో ఉన్నాడు. అతని యొక్క కుళ్ళు స్వభావము దుర్మార్గత దేశములో మరియొక అలజడి రేపింది. ఇతను ఎదోమీయుడైన యూదుడు. ప్రధానయాజకుని వంటవానికి లంచము ఇచ్చి ఆంటీపీటర్‌ని హత్యగావించి హెర్కనస్‌కి వారసుడు కావాలని కోరిక. హేరోదు కొషియస్ వద్దకు వెళ్ళి అతని సమ్మతిన మాల్కాస్‌ని తన తండ్రిని హత్య చేసినందుకు ప్రతీకారము చేయవలెనని తూరు పట్టణములోని రోమీయుల కోటలో అతని వధించాడు.

మాల్కాస్ యొక్క స్నేహితులు అప్పటి ప్రధాన యాజకుని ఫెలెక్స్ యొక్క కుమారుల మీద పగతీర్చు కొనవలెనను కొన్నారు. యెరూషలేము అంతా గొప్ప గందర గోళములో ఉంది. హేరోదు దమస్కులో రోగియై యున్నాడు. అందువలన తిరిగుబాటు దారుల యొక్క కోపము, పగ ఫయిజుల్ ఒక్కడి మీద నిలచింది. అయినను ఫయిజుల్ మహాపరాక్రమముతో ఆ తిరుగుబాటు దారులను పట్టణము అవతలకి తరిమి వేశాడు. హేరోదునకు కొంచెం స్వస్థత కలుగగానే ఇద్దరు అన్నదమ్ములు కలిసి కుట్రదారులను అణచివేశారు. సరిగా ఆ సమయములో హెర్కెనస్ తన కుమార్తెయైన మరియమ్నేమ హేరోదునకు ఇచ్చి వివాహము చేసి సంధి కుదర్చకపోయినట్లై అన్నదమ్ములు ఇద్దరు కలసి ప్రధాన యాజకునికి సరియైన విధంగా గుణపాఠము చెప్పి ఉండే వారు.

అయితే ఇంతలో ఈ కుట్ర పూర్తిగా ముగియలేదు. బ్రూటస్ కేషియస్ యుద్ధములో ఓడిపోయిన తర్వాత రోమా సామ్రాజ్యాధి నేతలలో ఒకరైన ఆంటనీ యొద్దకు యూదులలో కొందరు ఘనత వహించిన వారు వెళ్ళి అన్నదమ్ములిద్దరూ నేటి రోమా ప్రభుత్వమునకు వ్యతిరేకులని వారిని యూదయ నుండి తొలగించమని చెప్పారు. అయితే ఆంటనీ వారి మాటలు విశ్వసించకపోగా యూదయ అంతటికి పరిపాలనా బాధ్యత వారికి అప్పగించి, యూదులందరు ఈ కట్టడికి లోబడి ఉండవలెనని వచ్చిన వారిలో పదిహేను మందిని ఇందుకు బాధ్యులుగా బంధించి తర్వాత హేరోదు కాని ఆంటనీని అభ్యర్థించకపోయినట్లైతే వారందరిని చంపియుండే వాడు.

తర్వాత ఆంటనీ తూరు పట్టణము వచ్చినప్పుడు వెయ్యిమంది యూదా పెద్దలు ఆంటనీ యొద్దకు ఇదే విధమైన నేరారోపణలో సందర్శించారు. అయితే ఆంటనీ ఇది యూదుల తిరుగుబాటుకు నాంధిగా భావించి తన సైనికులతో వారిని చంపనాజ్ఞాపించాడు. కొందరు మరణించారు, మరి కొందరు గాయపడ్డారు. హేరోదు యెరూషలేము వచ్చినప్పుడు తిరుగుబాటుదారులు అతని పరివారము మీద ఇదే విధంగా ప్రవర్తించారు. ఈ సంగతి తెలిసిన ఆంటనీ తన స్వాధీనంలో ఉన్న పదిహేనుమందిని చంపించి ఇదే విధంగా మిగిలిన కుట్రదారులకు కూడా జరుగుతుందని ప్రకటించాడు.

ఆంటనీ రోమా పట్టణమునకు వెళ్ళిన తరువాత అరిస్టోబులస్ కుమారుడైన అంటనిగోనస్ పార్థియనులను మంచి చేసికొని తనను యూదయ సింహాసనము ఎక్కిస్తే వారికి వెయ్యి తలాంతుల ధనము, దేశములో ఎనిమిది వందల మంది సౌందర్యమైన యువతులను ఇస్తానని చెప్పి యెరూషలేము మీద దండెత్తి ఏ మాత్రము కష్టము లేకుండా

సింహాసనమునధిష్టించి ఫయిజల్‌ను, హెరియస్‌ను ఇనుప సంకెళ్ళతో బంధించి చెరసాలలో వేశాడు. హేరోదు అయితే ఆ చీకటిలో తప్పించుకొని తన తల్లిని,సోదరిని, భార్యను భార్య తల్లిని అనేకమంది స్నేహితులను, బంధువులను అప్పోలలస్ తీరమునున్న దుర్భేధ్యమైన మసాడా కోటలో చేర్చి తన తమ్ముడైన యోసేపును వారికి కావలిగాయుంచి తన సహాయము అడుగుటకు రోమా బయలుదేరాడు.

ఈ సమయంలో ఆంటిగోనస్ యూదయకు రాజుగా ప్రకటించుకొని దేశమును ఏలనారంభించాడు. పార్థియనులు హెర్కనస్‌ను, ఫయిజల్‌ను ఆంటిగోనస్‌కు అప్పచెప్పారు. తనకు సంభవించనున్న అవమానకరమైన మరణమును ఊహించిన ఫయిజల్ చెరలో తల పగులునట్లు గోడకు కొట్టుకొని మరణించాడు. ఆంటిగోనస్, హెర్కనస్ యొక్క రెండు చెవులు కోసి, అతను మరలా ప్రధాన యాజకునిగా ఉండుటకు వీలు లేకుండా చేసి అతనిని పార్థియనులకు అప్పగించాడు. పార్థియనులు వారి తిరుగు ప్రయాణములో అతనిని సెలూసియలో వదలి వెళ్ళారు.

హేరోదు ఆంటనితో తనకు తన తండ్రికి అతనితో ఉన్న సహవాసమును ఆసరాగా తీసికొని ఆంటనీకి గొప్ప ధనము ఇచ్చేటట్లుగా ఒడబడి ఏడు రోజులలో తను యూదయకు రాజుగా అభిషక్తునిగా సెనేటు యొక్క సమ్మతి పొంది ఆంటిగోనస్ రోమకు శత్రువుగా తీర్మానము చేయించాడు. వెంటనే హేరోదు బయలుదేరి టోలమిరేవులో ఓడదిగి అక్కడున్న రోమా కాల్బలమునకు సెనేట్ ఉత్తర్వులు చూపించి యొప్పే తీరమును స్వాధీనపరచుకొని మసాడాలో ఉన్న తన వారిని తీసికొని రెస్సాకోటను నాశనము చేశాడు.

రోమా సైన్యాధిపతులైన వెన్‌టీడియస్, సెలోలు ఆంటిగోనస్ ద్వారా గొప్ప సొమ్ము లంచముగా తీసికొని హేరోదు యెరూషలేము మీదకు వచ్చుటకు ఆటంకము లేర్పరచాడు. అయితే ప్రస్తుతమునకు గలిలయ పొందిన హేరోదు కొంత వరకు సంతృప్తి చెంది ఎఫ్రాటిస్ నది ప్రక్కన ఉన్న సామోసాటిస్ పట్టణమును ముట్టడి వేయుచున్న ఆంటనీ యొద్దకు వెళ్ళి వెంటడియోస్, సీలో చేసిన ద్రోహము గురించి వివరించాడు. హేరోదు సామోటోస్ పట్టణము వెళ్ళునపుడు తన తమ్ముడైన యోసేపును తన రాజ్యమును కాపాడుటకు మాత్రము నియమించగా అతను దానికి వ్యతిరేకంగా ఎరికోను ముట్టడించి ఆ యుద్ధములో వధించ బడ్డాడు. అతని సైన్యమంతయు ముక్కముక్కలుగా నరకబడ్డారు. ఈ విధంగా హేరోదు మరలా గలిలయను పోగొట్టుకొన్నారు.

హేరోదు అడిగినవన్ని మార్కు ఆంటనీ ఇచ్చాడు. హేరోదు సైన్యముతో యెరూషలేము వచ్చాడు. మొదట్లో సైన్యము అంతగా సహకరించక పోయినా, హేరోదు గాయపడినప్పటికీ తన తమ్ముని చంపిన వారి మీద పగతీర్చు కున్నాడు. సాపస్‌ను, ఆంటిగోనస్ యొక్క సైన్యాధిపతిని వధించాడు. సైన్యమంతటినీ నాశనము చేశాడు.

రోమా సైన్యాధిపతియైన సోసియస్ సహాయముతో యెరూషలేమును అనేక నెలలు ముట్టడి వేశారు. రోమా సైనికులు యెరూషలేమును లోపరచుకొని కొల్లసొమ్ము సంపాదించుకొని పురుషులను స్త్రీలను పిల్లలను చంపవలెనని యెరూషలేమును పూర్తిగా నాశనము చేయవలెనని యున్నారు. ఆ విధంగా జరిగించియుండే వారే కాని, హేరోదు వారికి విస్తారమైన ధనము ఇచ్చినందున ఆ పరిస్థితి తప్పించబడినది.

ఆంటగోనస్ చివరకు సాసోనస్‌కు లొంగిపోయాడు. సాసోనస్ అతనిని బంధించి హేరోదు యొద్దకు తీసికొని వచ్చాడు. హేరోదు సాసోనస్‌కు గొప్పధనము లంచముగా ఇచ్చి హెర్మానస్‌కు మరణదండన ఏర్పరచాడు. ఈ విధంగా 129 సం॥ల చరిత్ర గలిగిన హాస్మోనియస్ వంశము యొక్క ఆఖరి మొక్క త్రుంచబడింది.

ఇప్పుడు హేరోదు యూదయకు ఏకైక రాజుగా పూర్తి స్వతంత్రునిగా తన శత్రువు మీద పగ తీర్చుకొన ప్రారంభించాడు. హిల్లాలు, షమయి అని పిలువబడే సిల్లా, నవోలాసాలను తప్పించి మిగిలిన సన్‌హెద్రిన్ సభ్యులనందరినీ వధించాడు.

ఆనానిల్ అనబడే ఒక యాజకుని వారసత్వము ఉన్న బబులోనీయుని ప్రధాన యాజకునిగా నియమించాడు.

హేరోదు భార్య మరియమ్నే యొక్క తల్లియైన అలగ్జాండ్రా యొక్క స్నేహము ఈజిప్టు రాణి తన ప్రియుడైన మార్కు ఆంటనీతో ప్రధాన యాజకుని పదవిని మరియమ్నే తమ్ముడైన అరిస్టోబులస్‌ను ఆ పదవికి సూచించినది.

హేరోదు ఇందుకు భిన్నముగా తన వర్ధమాన చరిత్రకు జీవితానికి కారకుడైన మార్కు ఆంటనీ కోరిక మేరకు వృద్ధుడైన పార్థియన్ రాజు ప్రావోర్టిన్‌ని యెరూషలేము వచ్చునట్లు చేశాడు. తన మనస్సులో సరైన అదను చూచి చంపనాలోచించాడు. తర్వాత అరేబియా రాజైన మాల్కస్‌తో రాజద్రోహ మంతనాలు సాగిస్తున్నాడన్న నెపంతో సంహరించాడు.

ఈ లోపల అలెగ్జాండ్రా, క్లియోపాత్రతో తనకు ఉన్న సహవాసమును ఆసరాగా తీసుకొని తన కుమారుడైన అరిస్టోబులస్‌ను యూదా రాజరికములో కూడా ప్రవేశ పెట్టాలని చూచినది. కాని ఈ దురాలోచన అరిస్టోబులస్ మరణంతో, అలెగ్జాండ్రా కారాగారవాసము, ఆమె కుమార్తె మరియమ్నే మరణముతో ముగిసింది. ఈ దుఃఖకర పరిణామాలన్నీ ముసుగులో నడిచాయి.

క్రీ.పూ. 29లో అరిస్టోబులస్ ఎరికోలో ప్రమాదవశాత్తు నీళ్ళలో మునిగి చనిపోయినట్లును, మరియమ్నేకు మరణశిక్ష తీర్మానము, అలెగ్జాండ్రాకు క్రీ.పూ. 28లో మరణ దండన విధించడమైనది. కారణం వీరు హేరోదు మీద కుట్ర పన్నినట్లు నిరూపించబడటం. అమాయకులైన తన కుమారులైన అలెగ్జాండరు, అరిస్టోబులస్‌లు తన తండ్రి యొక్క కౄరత్వమునకు నొచ్చుకొని తన తల్లి మరణం విషయం వ్యతిరేకించినందున వారిద్దరు కూడా చంపబడ్డారు.

పై సంఘటనలన్నీటికి హేరోదు శిక్షించబడేవాడు కాని క్రీ.పూ. 31లో 'ఆక్టిస్' జరిగిన యుద్ధములో మార్కు ఆంటనీ క్లియోపాత్ర అగస్టస్ సీజరు చేతిలో పూర్తిగా ఓడించబడి ఆత్మహత్యలు చేసికొనిన తర్వాత 'రోడ్స్' ద్వీపములో ప్రపంచ అధినేతగా తీర్మానించబడిన 'ఆక్టాలియన్'ను కలిసికొని అతని స్తుతించి, అతని నామమును పాలస్తీనా అంతట హెచ్చించి అతనికి లోబడి దైవముగా పూజించెదననెడి వాగ్దానములు చేసి యూదయ మీద తన అధికారమును నిలబెట్టుకొన్నాడు.

తన రక్త సంబంధీకుల మీద, భార్యబిడ్డల మీద తను అనుసరించిన కౄరత హేరోదునకు తీవ్రమైన అను తాపము కలిగించినది. అతను మానసికముగా నరకము అనుభవించి ఆలోచనలతో బలహీనుడైనాడు.

ఈ సందర్భములో తన పెద్ద కుమారుడైన ఆంటీపేటరు రాజరికములోనికి రాకమునుపు తన వ్యక్తిగత జీవితములో తనకు జన్మించిన డోరిస్‌తో కలిసి హేరోదు మీద కుట్రపన్నియుండుట హేరోదు తెలిసికొని రోమా గవర్నరుగా సిరియాలో ఉన్న క్యుంటెలస్ వేరనస్ సమక్షమున విచారణ జరిపించి తన పెద్దకుమారునికి మరణదండన విధించాడు. ఈ సంగతి వినిన చక్రవర్తి అయిన ఆక్షాలియస్ ఈ విధంగా వాఖ్యానించాడు "హేరోదు కొడుకుగా పుట్టటం కంటే అతని పందిగా పుట్టటం శ్రేష్టము" అని.

హేరోదు జరిగించిన ఆకృత్యములకు ప్రతిఫలము (తీర్పు) తప్పించుకొనుటకును, తనకు సంరక్షకుడైన ఆక్షాలియస్‌ను సంతోష పెట్టి తను గొప్పగా సంతోషించుటకుగాను రెండు పట్టణములు కట్టించి వాటికి తన సంరక్షకుని పేర్లు పెట్టాడు. మొదటిది క్రీ.పూ. 22 హెర్కెనస్ సమరయను నాశనము చెయ్యక ముందు ఉన్నచోట కట్టిన పట్టణమునకు 'సెబటా' అనగా గ్రీకుభాషలో 'అగస్టస్' అని అర్థము వచ్చునది. రెండవది ట్రాటన్ గోపురమని పిలువబడిన చోటను మధ్యధరా సముద్రపు ఒడ్డున 'సిసారియా' పట్టణమును కట్టించెను. ఒక నాటకశాల మరియొక ఆటల పోటీలు జరుగు శాలలను యెరూషలేములో కట్టించాడు. అక్కడి చక్రవర్తి గౌరవార్థము ఆటల పోటీలు జరుగుచుండెను. రోమా సామ్రాజ్య చిహ్నమైన గ్రద్ద యొక్క ప్రతిమను దేవాలయపు ద్వారము యొద్ద నిలిపెను. చివరకు ఎంతగా దిగజారాడంటే పాలరాతితో చక్రవర్తి కొరకై ఆయనే దేవునిగా ఆగస్టస్ సీజరుకు ఒక దేవాలయము కట్టించాడు.

ఈ విగ్రహారాధనను అరికట్టుటకై పదిమంది యూదా యోధులు కలసి హేరోదును ఆ దేవాలయములోనే చంపుటకు ప్రతిన పూనినారు. కాని ఈ కుట్రను ముందుగానే

తెలిసికొనిన హేరోదు వారిని బంధించి అతి చిత్రమైన హింసలకు గురిచేసి చంపివేశాడు. ఈ కార్యములన్నీ కప్పిపుచ్చుకొని యూదుల మెప్పు పొందుటకై అయిదు శతాబ్దముల నుండి శిథిలమైపోయిన దేవాలయమును తిరిగి నిర్మించుటకు క్రీ.పూ. 17లో ఏర్పాట్లు గావించాడు. అందుకు రెండు సంవత్సరములు కావలసిన సామాగ్రిని సమకూర్చాడు. తొమ్మిదిన్నర సంవత్సరములు పూర్తి అయిన దేవాలయములో దైవకార్యక్రమములు మొదలైన తర్వాత అనేక సంవత్సరములు అనేక మంది నగిషీ పని వారిచే మన రక్షకుని కాలములో కూడ అది కట్టబడుచూనే యుండెను.

గెస్సియన్ ఫ్లోరా యూదయకు గవర్నరుగా నియమితుడైన తర్వాత పద్దెమిది వేలమంది పనివారిని దేవాలయ పని నుండి తొలగిస్తే, వారు సంపాదన లేక, ఉద్యోగము లేక, తిరుగుబాటుదారులై అక్రమములు సాగించుచూ క్రీ.శ.70 సం॥లో ఆ దేవాలయ నాశనమునకు పాత్రులైరి.

ఇంతవరకు నెహెమ్యా కాలము నుండి క్రొత్త నిబంధన ప్రారంభము వరకు క్రీస్తురాకడ వరకును సృష్టి ఆరంభము నుండి 4000 సం॥ల చరిత్ర పూర్తి అగుచున్నది.

అగస్టస్ సీజరు (కైసరౌగుస్తు) పరిపాలనలో ప్రపంచము శాంతి సమాధానములు కలిగియుండెను. మత్తయి 24:31లో ప్రభువు చెప్పిన విధముగా దేవాలయము పడగొట్టబడిన తర్వాత యూదులు చెదరగొట్టబడి 1948 ఇశ్రాయేలు స్వరాజ్యము స్థాపించుకొను వరకు ప్రవాసములో ఉన్నారు.


**గమనిక**

GNM మరియు B.Sc. Nursingలలో ఖాళీలు కలవు. మీ పిల్లలను చేర్చాలనుకొనే వారు వెంటనే ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేసి మీ సీటు రిజర్వ్ చేసుకోండి

**9676340371, 9704255416**


## బైబిల్ క్విజ్ - 17 జవాబులు

1. మహలా నోయా హొగ్లా మిల్కా తిర్సా (యెహో. 17:3)
2. షిలోహులో (18:1)
3. ఇశ్శాఖారీయుల (19:17)
4. ఆశ్రయపురములను (20:1-3)
5. 48 (21:41)
6. ఫీనెహాసు (22:13)
7. వేయిమందిని (23:10)
8. 110 సం॥లు (24:29)
9. కనజు (న్యాయా. 1:13)
10. తిమ్నత్సెరహులో (2:8)
11. కూషన్రిషాతాయిము (3:10)
12. లప్పీదోతు (4:4)
13. 40 సం॥లు (5:31)
14. గిద్యోనును (6:12)
15. 22,000 మంది (7:3)
16. జెబహు, సల్మున్నా (8:5)
17. యోతాము (9:5)
18. 22 సం॥లు (10:3)
19. గిలాదు (11:1)
20. 10 సం॥లు (12:11)
21. జొర్యా (13:2)
22. కొదమసింహము (14:5,6)
23. 1000 మందిని (15:15)
24. 20 సం॥లు (16:31)
25. 1100 (17:2)

గత నెల ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :

**పి. చిన్నారావు**

వినుకొండవారివీధి, బాప్టిస్టునగర్, విజయవాడ

సాక్ష్యము

# మా పోషకుడు యేసుప్రభువే

నా పేరు రాజవతి మా తల్లిదండ్రులు యాదవ కులస్థులు. వారికి మేము ముగ్గురం ఆడపిల్లలం. తర్వాత దేవుని ఆశీర్వాదము వలన ఇద్దరు మగ సంతానము కూడా కలిగారు. దేవుడు మనుష్యుల జీవితాలను మారుస్తాడు ఆనటానికి మా కుటుంబం ఒక నిదర్శనం. ఏ విధంగా దేవుడు మా జీవితాలను అనే విషయాన్ని ఈ పత్రిక ద్వారా తెలియజేయడానికి నాకు ఇచ్చిన ఈ అవకాశమునుబట్టి దేవునికి తర్వాత మా హృదయపూర్వక ధన్యవాదాలు చెల్లిస్తున్నాను.

1977 సం లో మా తల్లిగారు నాల్గవసారి గర్భవతిగా ఉన్నారు. అప్పటికే ముగ్గురు ఆడ సంతానంతో విసికి పోయిన మా నాన్నగారు ఇక నాల్గవసారి కూడా అమ్మాయే పుడుతుందేమోనని చాలా భయంగా, కోపంగా ఉన్నారు. ఎందుకుంటే మాది మధ్య తరగతి కుటుంబం. మా నాన్నగారు చిన్న వ్యాపారం చేసి కుటుంబాన్ని పోషించేవారు. అటువంటి పరిస్థితుల్లో నాల్గవసారి కూడా పాప పుట్టకూడదని మా అమ్మ తను పూజించే దేవుళ్ళందరికీ మ్రొక్కుబడి చేసుకుంది. అయినా ఏ దేవుడు మా తల్లి దండ్రులతో మట్లాడలేదు. వారియొుక్క వినలేదు. అప్పుడు ఒకరోజు మా నాన్నగారి కలలో ఒక ఫాదర్ తెల్లని అంగీ, చేతిలో ఒక కర్రతో కనిపించి ఈసారి మీకు మగసంతానం కలుగుతుంది. తప్పకుండా మీరు నా సన్నిధికి వచ్చి కానుక సమర్పించండి అని చెప్పాడు. ఆ కలలో కనిపించిన ఫాదర్ గారిని మా నాన్నగారు ఎప్పుడూ, ఎక్కడా చూడ లేదట. తర్వాత ఆ కలను గూర్చి మా ఇంటి దగ్గరే ఉన్న క్రైస్తవ బిడ్డలకు చెప్పినప్పుడు వారు ఇది దేవదర్శనం అని, దేవుడు మాట్లాడాడని మాకు వివరించి చెప్పారు. అంతవరకు మా తల్లిదండ్రులకు యేసుప్రభువు దేవుడని తెలియదు. అయితే దేవుడు చెప్పినట్టుగానే మాకు తమ్ముడు పుట్టాడు. అప్పటి నుండి మా అమ్మగారు ఎప్పుడైనా ఒక ఆదివారం చర్చికి వెళ్ళి పాస్టర్‌గారి చేత ప్రార్థన చేయించుకుని కానుక ఇచ్చి వచ్చేవారు. ఆ విధంగా అప్పుడప్పుడు నేను, మా అక్కయ్య ఇద్దరం కలిసి చర్చికి వెళ్ళటం బాగా అలవాటు చేసుకున్నాం ఒకరోజు చర్చిలో పాస్టర్‌గారు వాక్యం చెబుతూ మధ్యలో ఒక ప్రశ్న వేశారు. అదేమిటంటే నీవు చనిపోతే ఎక్కడికి వెళతావు? అని. ఈ ప్రశ్నకి సమాధానం క్రీస్తుని నీవు సొంత రక్షకునిగా అంగీకరించి బాప్తిస్మము పొందినవారు రక్షించబడి, పరలోకమునకు వెళతారు అని చెప్పారు. అప్పటి నుండి నాలో ఒక ఆసక్తి కలిగింది. వెంటనే నేను యేసుప్రభుని సొంత రక్షకునిగా అంగీకరించి బాప్తిస్మం పొందాలని తీర్మానించుకున్నాను. ఈ విషయమే నేను రోజు ప్రార్థన చేసేదాన్ని. మా సంఘంలో అందరూ నా గురించి ప్రార్థించేవారు. ఒకరోజు మా అమ్మతో నేను బాప్తిస్మం తీసుకుంటాను అని అడిగాను. ఆ మాట అనగానే మా అమ్మకి చాలా కోపం వచ్చింది. ఇక నన్ను చర్చికి వెళ్ళటం మానుకోమంది. బాప్తిస్మం తీసుకోవటమంటే మతాన్ని మార్చుకోవటమే కదా! అని ఆమె ఉద్దేశ్యం. ఎందుకంటే మా అమ్మకి ఇద్దరు అన్నలు ముగ్గురు తమ్ముళ్ళు, మా నాన్నకి ఎనిమిది మంది అన్నలు, ఒక చెల్లెలు ఉన్నారు. వీరంతా అన్యులు. ఇప్పుడు మతాన్ని మార్చుకుంటే మన బంధువులందరూ మనల్ని చాలా తక్కువగా చూస్తారు. మీరు ఆడపిల్లలు పెళ్ళిళ్ళు కావు అని మా అమ్మ నన్ను బాగా తిట్టి, నేను బాప్తిస్మము తీసుకోవడానికి అంగీకరించ లేదు. అయితే దేవుడు నాలో ఒక మొండి పట్టుదల

కలిగించాడు. అదే పట్టుదలతో నేను ఒక రోజు రాత్రి ఒంటిగంట వరకు ప్రార్ధన చేశాను. ఆ తర్వాత రోజు ఉదయం మా సంఘ పాస్టర్‌గారైన జోసఫ్‌గారు, కొంత మంది యౌవనస్తులతో కలిసి మా యింటికి వచ్చి యేసు ప్రభువును గూర్చి వివరంగా చెప్పి ప్రార్ధన చేసి నా బాప్తిస్మం వలన మీ కుటుంబానికి మేలే కాని కీడు రాదని చెప్పి వారిని ధైర్యపరచారు. పరిశుద్ధాత్మ ప్రేరేపణ వల్ల మా తల్లిదండ్రులు అంగీకరించడంతో నేను 1985 సం॥ "యేసుప్రభువుని నా స్వంతరక్షకునిగా అంగీకరించి బాప్తిస్మం పొందాను. నేను మారిన తర్వాత కూడా మా ఇంట్లో మా అమ్మగారు వారానికి రెండు మూడు రోజులు విగ్రహాలకు పూజలు చేసేది. అటువంటి పరిస్థితులలో రోజు దైవసేవకులు మా ఇంటికి వచ్చి సువార్తను అందించి ప్రార్ధన చేసేవారు.

ఆ విధంగా అందరి ప్రార్ధనల వలన దేవుడు తన ఉచితమైన కృపతో1986లో మా కుటుంబంలో అందరిని మార్చివేశాడు. మా ఇంట్లో ఉన్న విగ్రహాల ఫోటోలన్నీ మా నాన్నగారే స్వయంగా తీసివేశారు. వారు కూడా బాప్తిస్మం పొందారు. మా తల్లిదండ్రులు భయపడినట్లుగానే మా బంధువులంతా మా యింటికి రావటం మానేశారు. అయితే దేవుడు ఆశ్చర్యంగా అన్ని విషయాలలో మాకు సహాయం చేసి మమ్ములను ఆదరించాడు. బంధువులు దూరమైన లోటును తీర్చి ఆత్మీయముగా మమ్మల్ని చేరదీసిన వారినే మాకు బంధువులుగా చేసి మా అక్క వివాహము ఘనముగా జరిగించినాడు.

1990లో మా నాన్నగారు అనారోగ్యంతో మరణించారు మా కుటుంబానికి ఆధారము మా తండ్రిగారే, ఆయన మరణించే నాటికి మా అక్క వివాహం చేసుకుని తన యింటికి వెళ్ళినది. మా తమ్ముళ్ళు ఇద్దరు చాలా చిన్నవారు. అమ్మ ఏ పని చేయలేదు. ఇంక మాకు ఆధారం ఏమి లేదు. మేము ఏ విధంగా బ్రతుకుతామో అని చుట్టుప్రక్కల వారు అందరూ అనుకుంటుండగా, మేము నమ్మిన దేవుడు యేసుప్రభువు మమ్మల్ని ఆదుకుని మా కుటుంబానికి తండ్రిగా ఉండి మమ్మల్ని ఆదరించి పోషిస్తున్నాడు. ఇప్పటి వరకు మా పోషకుడు యేసుప్రభువే. మా గురించి మా కుటుంబము గురించి ప్రార్ధించండి. ఆమేన్.

## పాఠకులకు గమనిక

**'పరిశుద్ధత'** మాసపత్రికను మీరు ఎంతగానో ఆదరిస్తున్నందుకు మీకు మా కృతజ్ఞతలు. పత్రిక కావాలని అనేకమంది ఉత్తరాల ద్వారా, ఫోన్స్ ద్వారా అడుగుతున్నారు. "మీ పత్రిక ఫలానా చోట చూశాము. మీ పత్రిక చాలా బాగుందండీ, మా అధ్యాత్మిక జీవితానికి ఎంతో మేలుకరంగా ఉంది. దయచేసి మాకు కూడా పంపండి. మేము చందా కడతాము" అని అడుగుతున్నారు. అలా అడిగిన వాళ్ళందరికీ పంపాలంటే ఇప్పుడు చందా కట్టకుండా ఉచితంగా పత్రిక పొందుతున్న వాళ్ళందరికీ ఆపాలి. పత్రిక కావలసిన వాళ్ళు ఫోన్‌ద్వారా కాని, పోస్ట్‌కార్డ్ ద్వారా కాని తెలియజేయగలరు. నేటి పరిస్థితులలో పత్రిక నిర్వహణ చాలా వ్యయప్రయాసలతో కూడుకొని ఉన్నప్పటికీ, కేవలం విశ్వాసము ద్వారానే ఈ పత్రిక నిర్వహించగలుగు తున్నాము. అయితే పాఠకులు చందా కట్టడం తమ బాధ్యతగా గుర్తించాలి. ఎందుకంటే మీరు చందా కట్టటం వలన ఇంకా అనేకమందికి పత్రిక పంపడానికి సాధ్యమవుతుంది. సంవత్సరమంతటికీ కలిపి కేవలం 150/– రూపాయలు అన్నది ఎన్నతగినది కాదు. కావున పాఠకులు సహృదయముతో ఆలోచించి చందా కట్టవలసినగా ప్రభువు పేరట వేడుకొనుచున్నాను. **– ఎడిటర్**

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

## విద్యను అమ్ముతున్న కాలంలో విద్యాదానం చేస్తున్న

# I.E.R.F. మిషన్ విద్యా సంస్థలు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

**కృపాదానంగారి వీధి, క్లాపేట, 6వ లైను, ఒంగోలు**

బీద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప సదవకాశం. త్వరపడండి I.E.R.F. సంస్థ గత 40 సంవత్సరాలుగా పేద బడుగువర్గాల అభ్యున్నతి కొరకు విద్యారంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి రెసిడెన్షియల్ స్కూల్‌తో సమానంగా విద్యను అందిస్తుంది. గత ఏడాది మా U.C.L.I. స్కూల్‌నందు 10వ తరగతిలో 95% ఉత్తీర్ణత. అంతమాత్రమే కాక ఈ సంస్థలో చదివిన వారికి దైవానుగ్రహం కూడా మెండుగా లభిస్తుందని చెప్పటానికి ఋజువు ఈ సంస్థలో చదివిన వారు అనేకులు విదేశాలలో (అమెరికాలో) ఉద్యోగం చేస్తూ ఉండటం గమనార్హం. ఈ విధంగా పేద బడుగు వర్గాల అభ్యున్నతిని సాధిస్తున్న I.E.R.F. సంస్థ గత 4 సంవత్సరాలుగా 1,2,3 తరగతులకు ఉచితముగా కాన్వెంట్ స్థాయిలో ఇంగ్లీషు బోధన మొదలుపెట్టింది. పై క్లాసుల వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇంగ్లీషు బోధన కలదు. టీచర్స్ ఇంగ్లీషు మాతృభాష అయిన ఇంగ్లండు దేశపు వారు కావటం ఇంకొక ప్రత్యేకత. మా స్కూలునందు ఎలిమెంటరీ పిల్లలు సైతం ఇంగ్లీషు మాట్లాడము గమనార్హం.

### మా స్కూలు ప్రత్యేకతలు

★ అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
★ 1,2,3 తరగతులకు ఇంగ్లండ్ దేశపు యువతులచే ఉచిత ఇంగ్లీషు బోధన.
★ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు ఒక జత యూనిఫాం ఉచితంగా ఇవ్వబడును.
★ విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు.
★ కులమత సంబంధం లేదు ఎవరైనా బీదవారుగా ఉన్నవారు మా హాస్టల్‌లో చేరవచ్చును.
★ 1,2,3 తరగతులకు A/c Class Room సౌకర్యం కలదు.
★ ఎలిమెంటరీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం మరియు ఫ్యామిలీ సపోర్టు కలదు.
★ స్కూల్లో చదువుతున్న పిల్లల తలిదండ్రులకు కష్టకాలంలో వైద్య, ఆర్థిక సహాయము కొరకు కృషి చేయబడును.
★ బాలికలకు ఉచితంగా G.N.M. నర్సింగ్, INTER శిక్షణ ఇప్పించబడును.
★ B.Sc. నర్సింగ్ వారికి స్వల్ప ఫీజులతో శిక్షణ.
★ 1 నుండి 10 వరకు అడ్మిషన్లు మే 6 నుండి మొదలగును. సీట్లు పరిమితం విచ్చేయండి.

మీ పిల్లల చక్కని భవిష్యత్ కొరకు, ఉన్నత విద్యాబుద్ధుల కొరకు, చక్కని క్రమ శిక్షణ కొరకు ఐ.ఈ.ఆర్.ఎఫ్. సంస్థలో చేర్పించండి.

సీట్లు పరిమితం కనుక ముందుగా సీటు రిజర్వ్ చేసుకొనవలెను.

ఇట్లు
**రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటి,** కరస్పాండెంట్
సెల్ : 9676340371, 9704255416

# పరలోకము అనగానేమి?

**"పరలోకము"** అను ఈపదమును అక్షరార్ధముగా తీసుకొని దీని భావమును గమనింతము. పరలోకము అను ఈ పదము తెలుగు భాషలో రెండు పదముల కలయిక వలన ఏర్పడిన పదము. పర+లోకము= పరలోకము– పర అనగా– మనది కానిది, ఇతరులది అని అర్ధము. లోకము– నివాస ప్రాంతము– నివసించగల స్థలము దీనిని బట్టి పరలోకము అనగా మనము నివసించు భూమికి సంభందించిన లోకము కాక, మరో ఇతర లోకమని భావించాలి– పరలోకము అనగా ఇతర లోకము– ఇది ఎక్కడ వుంది? అక్కడ ఎవరున్నారు? అది ఎలా వుంది అనేవి పరిశీలించవలసిన అంశములు–

పరలోకము ఎక్కడ వున్నది అని తేల్చే దానికి నేటి వరకు దానిని ఒక స్థలముగా గుర్తించినవారు గాని, అక్కడకు చేరినవారు గాని అక్కడ విషయములు వచ్చి బోధించిన వారు గాని ఎవ్వరు లేరు– కాని పరలోకము నుండి దిగి వచ్చిన ఒకే ఒక వ్యక్తి ఇచ్చిన సాక్ష్యము ఇక్కడ మనము చూద్దాము– పరలోకము దేవుని నివాస స్థలము.

యోహాను3:13 "మరియు పరలోకము నుండి దిగివచ్చిన వాడే అనగా పరలోకములో నుండు మనుష్య కుమారునిగా దిగివచ్చిన యేసుక్రీస్తువారు – ఆ పరలోకము ఆయన ఇల్లు, ఆయన స్వాన్థ్యము – కాబట్టి పరలోకము గురించి ఎవరు ఎన్ని చెప్పిన అవి ఊహాజనితములే గాని, యేసుప్రభువువారు చెప్పేది మాత్రము సత్యము.

యోహాను14:2 "నా తండ్రి యింట అనేక నివాసములు గలవు. లేని యెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను" అని వ్రాయబడి వుంది. ఇక్కడ "నా తండ్రి ఇంట" అని వ్రాయబడింది. అంటే తండ్రికి ఒక పరలోకము, కుమారునికి ఒక పరలోకము లేవు గాని కుమారుడైన క్రీస్తు ఎప్పుడు తండ్రిని ఘనపరచువాడుగా నుండుటను బట్టియు, వారిరువురు ఏకమై యుండుటను బట్టియు యేసుప్రభువు వారు "నా తండ్రి యింట" అని చెప్పియున్నారు. ఇక్కడ నా తండ్రి యింట అనేక నివాసములు కలవు అంటున్నాడు. ఇవి ఎవరి కొరకు ఏర్పాటు చేయ బడుతున్నవి? ఈ ప్రశ్నకు సమాధానము కూడ అక్కడే ఉంది "మీకు స్థలము సిద్ధపరచ" బహుశ యేసుప్రభువు మీరు పరలోకములో సిద్ధపరచు ఈ స్థలము ఆయనను నమ్మి వెంబడించిన వారి కొరకు కావచ్చును. విశ్వాసుల నిరీక్షణ కూడా ఆ స్థలములో చేరుటయే కాబట్టి దీనిని పరలోకము అనుకొనవచ్చును.

(బి) అయితే ఈ పరలోకము ఎక్కడ వుంది అనేది మరొక ప్రశ్న. అపొ.కార్య. 7:50ని పరిశీలించుము.

యెష.66:1 ఆకాశము నా నివాసము, భూమి నా పాద పీఠము– నా విశ్రాంతి స్థలము ఏది? ఇవి అన్నియు నా హస్త కృత్యములు కావా? అని ప్రభువు చెప్పుచున్నాడు.

కీర్త123:1 ఆకాశమందు ఆసీనుడైనవాడా నీ తట్టు నా కన్నులెత్తుచున్నాను.

అపొ.కార్య.7:50 యెష.66:1లో చెప్పబడిన మాటలు ఆకాశము దేవుని యొక్క సింహాసనము యేసుప్రభువు వారే చెబుతున్నారు ఆకాశము నా నివాసము అని. అయితే కీర్తనాకారుడైన దావీదు అంటున్నారు "ఆకాశమందు ఆశీనుడై యున్నవాడా" అని ఈ రెండింటిని పరిశీలన చేసినపుడు ఆకాశములో ఒక సింహాసనము ఉన్నట్టుగాను ఆ సింహాసనముపై యేసుప్రభువు వారు ఆసీనుడైయున్నట్టుగాను కనిపించుచున్నది.

యిప్పుడు మనము యేసుప్రభువు వారు ఎక్కడ నుండి దిగి వచ్చినారు అను అంశము యోహాను 3:13ను పరిశీలిస్తే యేసుప్రభువు వారు పరలోకము నుండి దిగివచ్చి యున్నారు అని తెలుపబడింది. అంటే ఆకాశంలో సింహాసనము, ఆ సింహాసనముపై ఆసీనుడైన క్రీస్తు పరలోకము నుండి దిగి

వచ్చినట్టుగా గుర్తించాలి. అట్లయిన మరి పరలోకము ఎక్కడ? అంటే దేవుని సింహాసనము ఉన్నస్థలకు పరలోకము మరొక భావనలో ఆకాశములోనే పరలోకము వుంది. అదే దేవుని నివాస స్థలము.

ద్వితీ.26:15 "నీ పరిశుద్ధాలయమగు ఆకాశములో నుండి చూచి" అని వ్రాయబడి వుంది. వ్రాయబడిన వాక్యములో "నీ పరిశుద్ధాలయము" యేసుక్రీస్తువారు నివసించు పరిశుద్ధ ప్రదేశము, లేక ఆలయము ఇదే పరలోకము ఎక్కడ వుంది? ఆకాశములో వుంది దీనినిబట్టి పరలోకము అనేది ఆకాశములో వుంది అని గమనించగలము.

యెహెజ్కేలు1:1 ఆ కాలమందు ఆకాశము తెరువబడగా దేవునిని గూర్చిన దర్శనము నాకు కలిగెను.

యెహెజ్కేలు10:1 నేను చూచుచుండగా కెరూబులకు పైగానున్న ఆకాశ మండలము వంటి దానిలో నీలకాంతి మయమైన సింహాసనము వంటిదొకటి నాకు అగుపడెను.

పేర్కొనిన మొదటి వాక్యమునందు ఆకాశము తెరువ బడగా దేవుని దర్శనము కలిగింది. రెండవ దానిలో ఆకాశ మండలములో నీలకాంత మయమైన సింహాసనము కన బడిన రీతిగా ప్రవక్త యోహెజ్కేలు తనకు కలిగిన దర్శనమును గూర్చి వ్రాయుచున్నాడు. ఆకాశము పరలోకమని, దేవుని నివాస స్థలములని ఈక్రింది వాక్యములు ఋజువు చేయు చున్నవి. అయితే ఇప్పుడు ఆకాశము గూర్చిన కొన్ని వివర ములు పరిశీలించుదాము. దేనిని ఆకాశము అన్నాము.

ఆది1:1 ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజి యించెను 1:6:8 దేవుడు ఆ విశాలము చేసి క్రింది జలములను విశాలము మీది జలములకు వేరుపరచగా ఆ ప్రకారమాయెను దేవుడు ఆ విశాలమునకు ఆకాశమని పేరుపెట్టెను. యోబు9:8 ఆయన ఒక్కడే ఆకాశమండలమును విశాల పర్చువాడు పై వాక్యములను బట్టి ఆకాశము దేవునిచేత సృజింపబడిన ఒక గొప్ప విశాలమైన భాగమని గుర్తించవలసి వుంది.

1రాజులు.8:27.వ. నిశ్చయముగా దేవుడు ఈ లోకమందు నివాసము చేయడు. ఆకాశ మహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు" అని మహాజ్ఞానియైన సొలొమోను రాజు దేవుని స్తుతించి యున్నారు సొలొమోను ప్రార్ధనలో ఆకాశ, మహా కాశములు పట్టజాలవు అని అంటున్నారు. ఆకాశములు ఎన్ని వున్నట్టు? ఆకాశములు మూడు లేక ఆకాశము 3 భాగములు వున్నట్టుగా పరిశుద్ధ గ్రంథమునుండి చూడగలం.

మొదటి ఆకాశము-దురాత్మ సమూహముల నివాస స్థలము ఇది భూమిని ఆవరించి ఉన్న విశాలములోని మొదటి భాగము. ఎఫెసీ.6:12 ఆకాశమండలమందున్న దురాత్మల సమూహాముతో పోరాడుచున్నాము.

రెండవ ఆకాశము సాతాను దాని అనుచరుల నివాస స్థలము, మొదట భాగమునకు పైనుండు విశాలము ఇక్కడ నుండి ప్రభువు గర్వించిన సాతాను క్రిందకు పడద్రోసి యున్నారు. యెహెజ్కేలు 28:14-15

యెష.14:12-15 వచనములు తేజోనక్షత్రమా, వేకువ చుక్కా, నీవెట్లు ఆకాశము నుండి పడితివి... ఆకాశమునకు ఎక్కిపోయెదను. ఉత్తర దిక్కునున్న సభా పర్వతము మీద కూర్చుందును అని నీ మనస్సులో అనుకొంటివి గదా? దీనిని బట్టి రెండవ ఆకాశము లూసిఫర్ అను దూత యొక్క నివాస స్థలముగా గుర్తించుదాము. మూడవ ఆకాశము దేవుని యొక్క నివాసము, వచింపశక్యముగాని భాషను వుండినట్టుగా చెప్పబడింది. 2కొరి.12:2-4వరకు క్రీస్తునందున్న ఒక మనుష్యుని నేనెరుగుదును అతడు 14సం॥ క్రితము మూడవ ఆకాశమునకు కొనిపోబడెను. అతడు పరదైసునకు కొని పోబడి వచింపశక్యము కాని మాటలు వినెను ఆ మాటలు మనుష్యుడు పలుకకూడదు. ఇక్కడ మూడవ ఆకాశమును పరదైసు అన్నారు. అయితే లూకా 23:43లో యేసు ప్రభువువారు తనతో పాటు సిలువలో దొంగకు చెప్పిన మాటను గమనించుదాము. నేడు నీవు నాతో కూడ పరదైసులో వుందువు అని అన్నారు. ఇక్కడ ప్రభువు నీవు నాతోపాటు పరదైసులో వుందువు అంటున్నారు కాబట్టి మూడవ ఆకాశము, అది పరలోకముగాని పరదైసుగాని, ఏదైనను సరే అది దేవుని నివాస స్థలము.

**(సశేషం)**



# అక్షరయజ్ఞం



## బైబిల్ క్విజ్ - 18

న్యాయాధిపతులు 18 నుండి 1సమూయేలు 17 వరకు

శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఆ దినములలో ఇంకనూ స్వాస్థ్యము పొందియుండని గోత్రము ఏది?
2. ఏ గోత్రము వారు పరదేశియైన ఒకని ఉపపత్నిని చెరిచెను?
3. బెన్యామీనీయులతో యుద్ధము చేయుటకు కూడిన ఇశ్రాయేలీయులు ఎంతమంది?
4. ఇశ్రాయేలీయులు బెన్యామీనీయుల పట్ల ఏమని ప్రమాణము చేసిరి?
5. ఎలీమెలెకు కుమారుల పేర్లు ఏమిటి? (రూతు)
6. నయోమి పెనిమిటికి బంధువు ఎవరు?
7. బోయజు రూతుకు ఎన్ని యవలు ఇచ్చెను?
8. రూతు భర్త పేరు ఏమిటి?
9. ఎల్కానా ఏ పట్టణపు వాడు? (1సమూయేలు)
10. ఏలీ కుమారుల పేర్లు ఏమిటి?
11. తన వాక్కు చేత యెహోవా సమూయేలునకు ఎక్కడ ప్రత్యక్షమగుచు వచ్చెను?
12. ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులతో యుద్ధము చేయుటకు బయలుదేరి ఎక్కడ దిగిరి?
13. ఫిలిష్తీయులు దేవుని మందసమును ఎబెనెజెరు నుండి ఎక్కడికి తీసికొని వెళ్ళిరి?
14. యెహోవా మందసము ఫిలిష్తీయుల దేశములో ఎంత కాలము ఉండెను?
15. మందసము కిర్యాత్యారీములో ఎంత కాలముండెను?
16. సమూయేలు జ్యేష్ఠ కుమారుని ఏమిటి?
17. కీషు తండ్రి పేరు ఏమిటి?
18. రాహేలు సమాధి ఎక్కడ ఉంది?
19. బెజెకులో లెక్కించినప్పుడు ఇశ్రాయేలు వారు ఎంతమంది ఉండిరి?
20. సమూయేలు యెహోవాను వేడుకొనినప్పుడు ఏమి జరిగెను?
21. ఇశ్రాయేలీయులను ఏలనారంభించినప్పుడు సౌలు వయస్సు ఎంత?
22. ఫీనెహాసు జ్యేష్ఠ కుమారుని పేరు ఏమిటి?
23. తెలాయీములో జనులను లెక్కించినప్పుడు యూదా వారు ఎంతమంది ఉండిరి?
24. యెష్షయి పెద్ద కుమారుని పేరు ఏమిటి?
25. దావీదు గొఱ్ఱెలను మేపునప్పుడు ఏ ఏ జంతువులను చంపెను?

**గమనిక :** ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు బైబిలు నుండి గ్రహించవచ్చును. మీరు ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొనటం ద్వారా బైబిలు జ్ఞానమును సంపాదించాలన్నదే మా ఉద్దేశ్యం. కావున ప్రతి ఒక్కరూ ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొని బైబిలు జ్ఞానము సంపాదించటంతో పాటు బహుమతులు గెలుపొందవలసినదిగా కోరుచున్నాము.